తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : దత్తం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

4 ఏప్రిల్ 2025

సంపుటి : 277

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## బీసీ గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

- అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది
- ఢీల్లీ బీసీ గర్జాన సభపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

హైదరాబాద్,ఏప్రిల్ 03-తరంగాలు

తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూములపై ఇటీవల

-మిగతా 2 లో



# ఒక్క చెట్టు.. నరికేయొద్దు

హెచ్‌సీయూ భూములపై సుప్రీంకోర్టు ఆర్డర్

- చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్
- ఆ భూములను పరిశీలించి రిపోర్టు ఇవ్వాలి..
- చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు
- ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 03-తరంగాలు

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.

-మిగతా 2 లో



## బ్యాంకాక్‌లో ప్రధాని మోడీ

- థాయ్‌లాండ్ వెళ్లిన భారత ప్రధాని
- ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ
- అటు నుంచి అటే శ్రీలంకలో పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 03-తరంగాలు

ప్రధాని మోడీ బ్యాంకాక్ చేరుకున్నారు. అక్కడ ఘనస్వాగతం లభించింది. రెండు దేశాల పర్యటన కోసం గురువారం బయల్దేరి వెళ్లారు. గురువారం నుంచి థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ ఎయిర్‌పోర్టులో దిగగానే మోడీకి ఘనస్వాగతం లభించింది. థాయ్‌లాండ్ అధికారులతో పాటు

-మిగతా 2 లో



## కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట

- రైల్‌రోకో కేసు కొట్టివేత

హైదరాబాద్,ఏప్రిల్ 03-తరంగాలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు

-మిగతా 2 లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

- ముగిసిన ఇరుపక్షాల వాదనలు
- తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం

2 లో

## 3,000 దాటిన మయన్మార్ భూకంపం మృతుల సంఖ్య

- ప్రకటించిన సైన్యం

3 లో

## దొంగహామీలతో ప్రజలను మోసం చేశారు

గిరిజనులకు మంత్రి పదవి లేకుండా చేశారు

మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్ 03-తరంగాలు

దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. తులం బంగారం, 2 లక్షల రుణమాఫీ, యువతులకు స్కూటీలు ఏమయ్యాయని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హామీలు సగం.. సగం.. ఆగం ఆగం.. అయ్యాయి.. దేవుళ్ళను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేయడం పెద్ద విషయం కాదని అన్నారు. ఈ మేరకు మాజీ

-మిగతా 2 లో






## రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

- సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్
- బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 03-తరంగాలు

సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది.

-మిగతా 2 లో

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

- విద్యార్థులకు అండగా ఉంటామన్న రఘునందన్

హైదరాబాద్,ఏప్రిల్ 03-తరంగాలు

హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని బిజెపి ఎంపి రఘునందన్ రావు అన్నారు. ఓవైపు విద్యార్థులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. విద్యార్థులకు భాజపా అండగా ఉంటుందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు

-మిగతా 2 లో



## హెచ్‌సీయూ భూములపై మొండి వైఖరి వీడాలి

హైకోర్టు చీవాట్లు పెడుతున్నా.. రేవంత్ బుద్ధి మారటం లేదు

మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, ఏప్రిల్ 03-తరంగాలు

హెచ్‌సీయూ భూముల వేలంపై సీఎం రేవంత్‌రెడ్డి మొండివైఖరిని వీడనాడాలని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ హై కోర్టు చీవాట్లు పెడుతున్నా రేవంత్ ప్రభుత్వం తీరు మారదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం అంటే బాస్ కాదు ప్రజా సేవకుడని అన్నారు. అర్ధరాత్రి బుల్డోజర్లతో హెచ్‌సీయూ

-మిగతా 2 లో




## రాష్ట్రంలో పలుచోట్ల వర్షం

- ఉరుములు,మెరుపులతో భారీ వాన
- పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం
- ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు
- అధికారులను అప్రమత్తంచేసిన సీఎం రేవంత్
- నగరంలో తక్షణ చర్యలు చేపట్టాలన్న మంత్రి పొన్నం

హైదరాబాద్,ఏప్రిల్ 03-తరంగాలు

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ

-మిగతా 2 లో



తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# ఒక్క చెట్టు.. నరికేయొద్దు

(మొదటి తరువాయి)

కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 03-తరంగాలు

తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైనదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని




జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరఫున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు దిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు.

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

(మొదటి తరువాయి)

అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

# రాష్ట్రంలో పలుచోట్ల వర్షం

(మొదటి తరువాయి)

సమీపంలో వేరుశనగ పంట పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మినార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. పలుచోట్లు- చెట్లు- కూలిపోయాయి. స్తంభాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్- పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు- ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

## బీసీ గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

(మొదటి తరువాయి)

జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపించగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడుతున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటు-న్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీ-ఆర్ పగటి కలలు కంటు-న్నాడు అంటూ మహేష్ గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు తిరిగి అవకాశం కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం జరగాల్సిన మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## బ్యాంకాక్‌లో ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)

భారతీయులు భారీ స్వాగతం పలికారు. తొలుత రెండు రోజుల పాటు థాయ్‌లాండ్‌లో మోడీ పర్యటించనున్నారు. థాయ్‌లాండ్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో మోడీ పాల్గొనన్నారు. పర్యటనలో భాగంగా థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో కూడా భేటీ అయి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇక సాయంత్రం బిమ్‌స్టెక్ సదస్సులో మోడీ పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తో పాటు- థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ఇక ఈ సదస్సులో సాంకేతిక, ఆర్థిక సహకారంపై చర్చించనున్నారు.

## దొంగహామీలతో ప్రజలను మోసం చేశారు

(మొదటి తరువాయి)

మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతి కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అధికారికంగా ప్రకటించారు.. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది.. బంజారా భవన్ ఏర్పాటు- చేశారు, తండాలను గ్రామపంచాతీలుగా ఏర్పాటు-, మంచినీటి సరఫరా ఏర్పాటు, పాలమూరు బిడ్డ, నల్లమల బిడ్డ అనే రేవంత్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలో రుణమాఫీ ఎందుకు చేయలేదు.. రైతు బంధు వర్ష కాలంలో 8 వేల కోట్లు-, యాసంగిలో 4 వేల కోట్లను ప్రజలకు ఎగ్గొట్టిన ఘనుడు రేవంత్ రెడ్డి.. కరోనా సమయంలో కేసీఆర్ రైతు బంధు ఇచ్చిండు.. రేవంత్ రెడ్డి కుటు-ంబ ఆదాయమే ముఖ్యం.. అయితే లూటీ- లేకుంటే లాఠీ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫోర్త్ సిటీ- పేరున వేల ఎకరాల భూమిని లాక్కుంటు-న్నారు.. 16 నెలల అవుతున్న పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదు.. కేసీఆర్ కిట్టు-, రమజాన్ టోఫా, రైతు బంధు, ఫీజు రీయింబర్స్ మెంట్ లు బంద్ చేశారని మండిపడ్డారు. గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వని రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ప్రభుత్వ భూములు అమ్ముకోవడమే రేవంత్ రెడ్డి పని.. 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపిన రేవంత్ రెడ్డి.. 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ మోసం చేశారు.. దమ్ముంటే గన్మెన్లు, పోలీసులు లేకుండా బోయిన్ గుట్ట తండాకురా...రుణమాఫీ అయిందా లేదా చెబుతారు అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.

## కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట

(మొదటి తరువాయి)

అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో.. కేసును కొట్టివేయాలంటూ కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కేసీఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. కేసీఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

(మొదటి తరువాయి)

తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై హెచ్‌సీయూ విద్యార్థుల పోరాట ఫలితంగానే కోర్టు తీర్పు వచ్చిందన్నారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మేం కూడా పోరాడతాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు- కొట్టవద్దని వాల్టా చట్టం చెబుతోంది. ఒక్క చెట్టు- కొట్టడానికే అనుమతి అవసరమైతే.. వందల చెట్లు ఎలా కొట్టారు? మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అనుకున్న ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ వంటిదని రఘునందన్ పేర్కొన్నారు.

## హెచ్‌సీయూ భూములపై మొండి వైఖరి వీడాలి

(మొదటి తరువాయి)

యూనివర్సిటీలోకి ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని చెప్పారు. భూముల వివాదంలో విద్యార్థులను మంత్రులు చులకనగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫ్యూచర్ సిటీకి 14 వేల ఎకరాలు ఉండగా హైదరాబాద్‌లో ఉన్న భూమిని ఎందుకు తీసుకుంటున్నారని నిలదీశారు. హెచ్‌సీయూలో వన్యప్రాణులు లేవని ఎలా చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. దయచేసి కంచె గచ్చిబౌలి 400 ఎకరాలను ఎవరు కొనవద్దని అన్నారు. ఇప్పుడు కంచె గచ్చిబౌలి భూములను ఎవరు కొన్న ఇబ్బందులు పడాల్సివస్తుందని కేటీఆర్ చెప్పారు. మూడేళ్లలో వచ్చేది తమ ప్రభుత్వమేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలపై ఇదే తమ కమిట్మెంట్ అని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక అతిపెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎవరైనా ఆ భూములు కొంటే మళ్లీ వెనక్కు తీసుకుంటామని తేల్చిచెప్పారు. అద్భుతమైన పార్క్‌గా మార్చి హెచ్‌సీయూకు కానుకగా ఇస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రియల్ ఎస్టేట్ ఆలోచన అని విమర్శించారు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తాము ఉద్యమం చేస్తామని హెచ్చరించారు

## 3,000 దాటిన మయన్మార్ భూకంపం మృతుల సంఖ్య..

– ప్రకటించిన సైన్యం



**మయన్మార్ ఏప్రిల్ 03-తరంగాలు**

భూ విలయంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ విపత్తులో మరణించిన వారి సంఖ్య 3 వేలు దాటింది. వేల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు.శుక్రవారం మధ్యాహ్నం సమయంలో మయన్మార్‌లో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే 7.7, 6.3 తీవ్రతతో భూమి కంపించింది. ఈ ప్రకంపనలకు రోడ్లు, వంతెనలు, ఇళ్లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించే కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటి వరకూ 3,085 మంది మరణించినట్లు మయన్మార్ సైన్యం గురువారం ప్రకటించింది. దాదాపు 4,715 మంది గాయపడినట్లు పేర్కొంది. మరో 341 మంది గల్లంతైనట్లు వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దేశంలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించింది. 17 దేశాల నుంచి వచ్చిన సహాయ సిబ్బంది శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. ఈ విపత్తులో అండగా నిలబడి అవసరమైన సాయాన్ని అందిస్తున్న దేశాలకు ఈ సందర్భంగా సైన్యం కృతజ్ఞతలు తెలిపింది. మరోవైపు ప్రస్తుత విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10 వేలు దాటే అవకాశముందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేసిన విషయం తెలిసిందే.

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ మెయిల్‌కు బాంబు బెదిరింపు..



**నాగర్ కర్నూల్: ఏప్రిల్ 03-తరంగాలు**

నాగర్ కర్నూల్ కలెక్టర్ మెయిల్ కు గురువారం బాంబు బెదిరింపు మెసేజ్ కలకలం రేపింది. అల్లాహు అక్బర్ అనే పేరుతో మెసేజ్ రాగా అధికారులు మధ్యాహ్నం చూసుకున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు కలెక్టరేట్ ను బాంబులతో పేలుస్తామంటూ మెసేజ్ లో ఉండడంతో కంగుతిన్న పోలీసులు హుటాహుటినా డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు, సీఐ కనకయ్య బాంబు స్క్వాడ్ బృందంతో కలెక్టరేట్ కు చేరుకుని పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.మెసేజ్ లో పెట్టిన మూడున్నర గంటల సమయం వరకు కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది టెన్షన్‌కు గురయ్యారు. సమయం దాటి పోవడంతో ఎలాంటి ఘటన చోటు చేసుకోకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం పోలీసులు మెయిల్ మెసేజ్‌పై దర్యాప్తు ప్రారంభించారు. మెయిల్ చేసిన వ్యక్తి పేరు ముప్పాల లక్ష్మణరావు అని ఉండడం, దాని కింద అల్లాహ్ అక్బర్ అని ఉందని డీఎస్పీ మీడియాకు వివరించారు. ఇది ఫేక్ మెసేజ్ గా గుర్తించామని వివరించారు. మెయిల్ చేసిన వ్యక్తి ని గుర్తించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న యువకుడు అరెస్టు



**బంజారాహిల్స్, ఏప్రిల్ 03-తరంగాలు**

బిర్యానీ సెంటర్ వద్ద నిలబడి డ్రగ్స్ విక్రయిస్తున్న యువకుడిని అబ్కారీకి చెందిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్‌రోడ్డు నెంబరు 11 తాడిపత్రి బిర్యానీ సెంటర్ వద్ద డ్రగ్స్ అమ్మకాలు సాగుతున్నట్టు అబ్కారీ పోలీసులకు సమాచారం అందింది. దీంతో మఫ్టీలో నిఘా పెట్టగా ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతన్ని తనిఖీ చేయగా 7 గ్రాముల కోకైన్, 3.7 గ్రాముల ఎక్స్టసీ పిల్స్ లభించాయి. ప్రశ్నించగా ఓ పెడలర్ వద్ద నుంచి కొనుగోలు చేసి వాటిని ఎక్కువ ధరకు అమ్ముతున్నట్టు తేలింది. నిందితుడు వెస్ట్‌గోదావరి జిల్లా భీమవరానికి చెందిన కోపర్తి సాయిమణికంఠ అని తేలింది. పోలీసులు అతని వద్ద నుంచి మత్తు పదార్థాలు, ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# బెంగళూరు రైల్వేస్టేషన్ సమీపంలో.. బీహార్ యువతిపై అత్యాచారం



**బెంగళూరు:ఏప్రిల్ 03-తరంగాలు**

కర్ణాటక రాజధాని బెంగళూరు రైల్వే స్టేషన్ సమీపంలో బీహార్‌కు చెందిన యువతిపై అత్యాచారం జరిగింది. వెంట ఉన్న సోదరుడి వరుస వ్యక్తిని అడ్డుకుని ఆమెను లాక్కెళ్లారు. రైల్వే స్టేషన్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో ఒకడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. బీహార్‌కు చెందిన 19 ఏళ్ల యువతి కేరళలోని ఎర్నాకుళంలో పని చేస్తున్నది. సొంత రాష్ట్రానికి వెళ్లేందుకు రైలులో బెంగళూరుకు బయలుదేరింది. ఏప్రిల్ 2న తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో కజిన్‌కు ఫోన్ చేసింది. అతడి సూచన మేరకు కేఆర్‌పురం రైల్వే స్టేషన్‌లో ఆమె దిగింది.కాగా, రైలు దిగిన ఆ యువతి తన కజిన్‌ను కలిసింది. ఫుడ్ కోసం అతడితో కలిసి రైల్వే స్టేషన్ బయటకు వచ్చింది. ఆటోలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు వారిని అడ్డగించారు. ఒక వ్యక్తి కజిన్‌ను పట్టుకోగా, మరో వ్యక్తి ఆ యువతిని సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. మరోవైపు యువతి కేకలు విన్న స్థానికులు స్పందించారు. ఆ యువతిని కాపాడారు. అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అతడ్ని ప్రశ్నించిన తర్వాత మరో వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. యువతిపై అత్యాచారానికి పాల్పడిన ఆసిఫ్, కజిన్‌ను అడ్డుకున్న సయ్యద్ ముషార్‌ను నిందితులను పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రియుడి మోజులో కన్నపిల్లను కడతేర్చిన కసాయి

**రజితను, ప్రియుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**



**సంగారెడ్డి, ఏప్రిల్ 03-తరంగాలు**

అమీన్‌పూర్ లో తల్లి తన కడుపున పుట్టిన పిల్లలకు విషమిచ్చి కడతేర్చిన ఘటన సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అమ్మతనానికి మాయని మచ్చగా రజిత అనే మహిళ ప్రియుడి మోజులో పడి ముగ్గురు పిల్లలను మృత్యుఒడికి చేర్చింది. ఈ ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు రజితను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ముగ్గురు పిల్లల్ని చంపిన తల్లి రజితను పోలీసులు అరెస్ట్ చేశారు. తల్లి రజితతో పాటు– ప్రియుడు శివను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు. ఓ పార్టీలో శివ అనే వ్యక్తితో రజితకు పరిచయం ఏర్పడింది. పదో తరగతి వరకు శివతో కలిసి రజిత చదువుకుంది. ఆ పరిచయం కాస్త అక్రమసంబంధానికి దారితీసింది. గత కొన్ని నెలల నుంచి శివతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తోంది రజిత. ఈ క్రమంలో శివతో కలిసి బతకాలని రజిత ప్లాన్ చేసింది.. పెళ్లి అయి ముగ్గురు పిల్లలు ఉన్నందున తనతో ఉండేందుకు ప్రియుడు శివ నిరాకరించాడు. పిల్లల్ని చంపి వస్తే తనతో జీవించేందుకు అవకాశం ఇస్తానని శివ చెప్పాడు. పిల్లలకు పెరుగులో విషం కలిపి చంపేయాలని రజితకు సలహా ఇచ్చాడు. పిల్లలు చచ్చిపోతే భర్త చెన్నయ్యను పోలీసులు అరెస్టు చేస్తారని ఐడియా ఇచ్చాడు. ప్రియుడు శివ ఇచ్చిన ఐడియాతోనే ముగ్గురు పిల్లల్ని చంపి కడుపు నొప్పి నాటకం ఆడింది తల్లి రజిత. పిల్లలు ముగ్గురు సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8) కూడా విగతజీవులై పడిపోయారు. భార్య రజిత కడుపునొప్పిగా ఉందని చెప్పడంతో చెన్నయ్య ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు. మొదట పోలీసులు చెన్నయ్య మీదే అనుమానం పెట్టుకున్నారు. కానీ, విచారణలో రజిత అసలు బాగోతం వెలుగుచూసింది.

# ఆస్తుల వెల్లడికి సుప్రీం జడ్జీల అంగీకారం

**ఫుల్ కోర్ట్ మీటింగ్‌లో ఏకగ్రీవ తీర్మానం**

**జడ్జీ ఇంట్లో నోట్ల కట్టల నేపథ్యంలో నిర్ణయం**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 03-తరంగాలు**

న్యాయ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించే లక్ష్యంతో తమ ఆస్తులను బహిర్గతం చేయడానికి సుప్రీంకోర్టుకు చెందిన 30 మంది సిట్టింగ్ న్యాయమూర్తులు అంగీకరించారు. తమ ఆస్తులను సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురించేందుకు ప్రధాన న్యాయమూర్తితోసహా న్యాయమూర్తులందరూ ఆమోదం తెలిపారు. ఈ నెల 1న జరిగిన ఫుల్ కోర్టులో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది భవిష్యత్తు న్యాయమూర్తులకు కూడా వర్తిస్తుంది. గత సంప్రదాయాలకు పూర్తి భిన్నంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక ప్రతి సంవత్సరం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. గతంలో న్యాయమూర్తులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)కి తమ ఆస్తుల వివరాలు అందచేసేవారు. అది కూడా తప్పనిసరి కాదు. న్యాయమూర్తులు స్వచ్ఛందంగా తమ ఆస్తులను బహిర్గతం చేసేవారు. కాగా, తాజా నిర్ణయానికి సంబంధించిన తీర్మానం ఇంకా కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ కాలేదు. ఇటీవల ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో మంటలు చెలరేగి కాలిపోయిన కరెన్సీ కట్టలు కనిపించటం తీవ్ర కలకలం రేపింది.

## బిసి రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

**రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు రాహుల్ హామీ**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 03-తరంగాలు**



బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో కొట్లాడుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్‌లో అగ్రనేతలు సోనియా,రాహుల్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల బృందం కలిసింది. బుధవారం జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ అగ్రనేతలకు వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వెన్నంటే ఉన్నారని అన్నారు. మేలు చేస్తే మరచిపోరని చెప్పారు. రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల్లో జీవితాల్లో మార్పులు తెస్తాయని అన్నారు. మరింత కష్టపడి అందరికీ సంక్షేమ ఫలాలను పంచాలని సూచించారు. ఈ సందర్భంగా తనను కలిసి రాష్ట్ర నాయకులను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు..

## సుప్రీం తీర్పుతో సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల హర్షం



**హైదరాబాద్, ఏప్రిల్ 03-తరంగాలు**

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

## సంపాదకీయం

# హద్దుల్లో ఉంటూ.. పాలన సాగించాలి!

ప్రజాసంక్షేమం, అభివృద్ధి గాలికి పోయింది. ఎవరు అధికారంలో ఉన్నా తమకు అనుకూలమైన పనులు నెరవేర్చుకోవడంలో బిజీగా ఉన్నారు. అన్నీ రాజకీయాల చుట్టే తిరుగుతున్నాయి. ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం తీర్పు రిజర్వ్ చేసింది. ఏం తీర్పు రాబోతోందో అన్నది సర్వత్రా ఉత్కంఠగా ఉంది. గతంలో ఉన్నట్లుగానే చట్టాలు ఉన్నాయని, కొత్తగా ఉప ఎన్నికలు రావడానికి అవకాశం లేదని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వ్యాఖ్యలు చేశారు. దీనిపైనా సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. సిఎంకు నియంత్రణ లేదా అని ప్రశ్నించింది. అంటే నేతలు ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదు. ఇకపోతే బిసి రిజర్వేషన్లపై ఢిల్లీ వేదికగా మొత్తం ప్రభుత్వమే తరలి వెళ్లి ధర్నా చేసింది. సిఎం రేవంత్ సహా మంత్రులు, కాంగ్రెస్ పరివారం వెళ్లింది. నిజానికి ఇదంతా ఓ పద్దతి ప్రకారం జరగాల్సిన వ్యవహారం. రాజ్యాంగ విలువలు, నిబంధనలతో కూడుకున్న విషయం. దీనిపై తేల్చండి అంటూ..ఢిల్లీకి వెళ్లారు. ధర్మయుద్ధం అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. కాంగ్రెస్ తాను ఇచ్చిన,ఇస్తున్న హామీలకు కేంద్రాన్ని బాధ్యులుగా చేసి విమర్శలు చేయడం సరికాదు. ఇకపోతే హైదరాబాద్‌కు ధీటుగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రకటించారు. అక్కడ పరిశ్రమలు, ఐటి సంస్థలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. మరి కొత్తగా ఇప్పుడు వివాదంలోకి వచ్చిన 400 ఎకరాల్లో ఐటి పార్కులు అభివృద్ధి చేస్తామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చెప్పడం దారుణం కాక మరోటి కాదు. ఓ వైపు ఆందోళనలు జరుగు తున్నా, సుప్రీం విచారణ చేస్తున్నా ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించడంలో పాలకులు విఫలం అవుతున్నారు. నిజానికి ఈ 400 ఎకరాలను అర్జంటుగా అమ్మి డబ్బులు చేసుకోవాలన్న ఆత్రుత పాలకుల్లో ఉంది. ఇకపోతే బిఆర్ఎస్ నేతలు గత పాపాలను వదిలి కొత్తగా కాంగ్రెస్ మాత్రమే పాపాలు చేస్తున్నదన్న రీతిలో తెగ రెచ్చిపోయి మాట్లాడుతున్నారు. దీంతో తమ పాపాల తాలూకు వాసనలు రాకుండా చూసుకోవాలన్న పనిలో పడ్డారు. అందుకే విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టల కుంభకోణాలు,అవినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. వారి పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని విమర్శలు వచ్చాయి. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు.ఈ క్రమంలో గతంలో, ఇప్పుడు అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజలే తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ.. ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి అసలుసిసలు కృషి చేయాలి. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చుకోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. ఉచిత పథకాలకు పాతరేయాలి. సన్న బియ్యం ఇస్తున్నామని చంకలు గుద్దుకోకుండా..అర్హులకు అదీ ధరలు పెంచి ఇవ్వాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు కూడా నిజాలు గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం ఉండదు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప ముమ్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా అన్నది పనుల్లో చూపాలి. ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. సిఎం రేవంత్ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. బిఆర్ఎస్ అవినీతిని ఎండగట్టడమే పాలన కాదు. పనులు కూడా చేస్తూ పోవాలని గుర్తించాలి. ఎపిలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగాన్ని గుర్తించాలి. చంద్రబాబు ప్రజల సంక్షేమం కోరి ముందుకు అడుగేస్తున్నారు. పెండింగ్ పనుల్లో వేగం పెంచారు. ఇచ్చినహామీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేపట్టారు. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేశారు.వేగంగా సమస్యల పరిష్కారానికి చర్యలకు పూనుకుంటున్నారు. ఈ క్రమంలో వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.


# ధనిక రాష్ట్రంలో 84శాతం పేదలా?




తెలంగాణ ధనిక రాష్ట్రమని, తలసరి ఆదాయం లెక్కన దేశంలో మొదటిస్థానంలో ఉందని మన నాయకులు గొప్పగా చెపుతుంటారు. అయితే ఇంతవరకు 90 లక్షల రేషన్ కార్డులు మంజూరు కాగా, కొత్తగా ఇంకా 10 లక్షల కార్డులు ఇవ్వబోతున్నారు. ప్రభుత్వం ప్రకారం తెలంగాణలో 84శాతం జనాభాకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా ఉగాదినాడు ఆరంభమైంది. ఈ లెక్కన రాష్ట్ర జనాభాలో 84శాతం మంది పేదవారే. స్వాతంత్ర్యం వచ్చి దేశ విభజన జరిగినప్పుడు పంజాబ్ రాష్ట్రంలో మంచి పంటలు పండే భూములు పాకిస్తాన్‌కు వెళ్లాయి. దానితో దేశంలో తిండిగింజల కొరత ఏర్పడింది. మొదటి పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ భాక్రానంగల్ వంటి బహుళార్థ సాధక ప్రాజెక్టులు నిర్మించడంతో ఆహారధాన్యాల దిగుబడి పెరిగింది. అయినా, పెరుగుతున్న జనాభాకు అది సరిపోక ఆహార కొరత నెలకొంది. అప్పటి పరిస్థితుల్లో పేదలకు ఆహారభద్రత కల్పించడానికి 1955లో ప్రజాపంపిణీ వ్యవస్థ ఏర్పాటు చేసి, పేదలకు రేషన్‌కార్డుల ద్వారా సబ్సిడీపై ఆహారధాన్యాలు పంపిణీ చేశారు. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా, పేదలకు ఆహారధాన్యాలు సరిగా అందలేదు. దీనిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం 2013లో ప్రజలకు ఆహారధాన్యాలు సబ్సిడీపై అందించడానికి నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (జాతీయ ఆహార భద్రత చట్టం) తీసుకొచ్చింది. దీనితో రాష్ట్రాలకు కావలసిన ఆహారధాన్యాలు, కిరోసిన్ వంటివి కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్నది.తెలంగాణ ఏర్పడ్డాక, రాష్ట్రానికి ప్రతినెలా ఒక లక్ష ఆరువేల టన్నుల బియ్యం, 4,300 టన్నుల గోధుమలు, 5 వేల టన్నుల చక్కెర వంటివి కేంద్రం ఇచ్చింది. 2015 ఏప్రిల్ నుంచి కేంద్రం ఇచ్చిన బియ్యం, గోధుమలకు అదనంగా రాష్ట్రం మరో 56 వేల టన్నుల బియ్యం, 8 వేల టన్నుల గోధుమలు ప్రతి నెల ప్రజా పంపిణీ వ్యవస్థకు అందజేసింది. అదీకాక కేంద్రం ఇచ్చే కార్డు ఉన్న కుటుంబంలో ప్రతి వ్యక్తికి 5 కిలోల బియ్యం ఇవ్వగా, రాష్ట్రం ఇంకో కిలో బియ్యం తన వంతు వాటాగా కలిపి ఆరు కిలోలు ఇస్తున్నది. ఈ చర్య రాజకీయ లబ్ధి కోసం తీసుకున్నదే కాని, నిజంగా అవసరం ఉన్నదా అని చూడలేదు. కరోనా సమయం నుంచి కేంద్ర ప్రభుత్వం దేశంలోని 80 కోట్ల కుటుంబాలకు ఉచితంగా ఆహారధాన్యాలు సరఫరా చేస్తున్నది. అందులో భాగంగా తెలంగాణలో కేంద్రం తరపున 55 లక్షల కార్డుల ద్వారా కోటి 92 లక్షల జనాభాకు ఉచితంగా రేషన్ అందజేస్తున్నది. దీనికి అదనంగా రాష్ట్రం 35లక్షల రేషన్ కార్డుల ద్వారా 90 లక్షల మందికి రేషన్ అందజేస్తున్నది. అంటే మొత్తం 90 లక్షల రేషన్ కార్డులతో సుమారు 2కోట్ల 82లక్షల మందికి రేషన్ అందిస్తున్నారు. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంకో 10 లక్షలు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నది. దానితో రాష్ట్రంలో మొత్తంగా ఒక కోటి రేషన్ కార్డులతో సుమారు 3.12 కోట్ల జనాభాకు రేషన్ ఇస్తున్నారు. ఇంతకు పూర్వం దొడ్డు బియ్యం ఇవ్వగా, ఉగాది నుంచి సన్నబియ్యం ఇస్తున్నారు. దేశంలో నీతీఆయోగ్ లెక్కల ప్రకారం జనాభాలో 3.74శాతం ప్రజలు అతి పేదలుగా ఉన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న జనాభా ఏ లెక్కన చూసినా 20శాతం లోపే. అటువంటి పరిస్థితిలో ఉచితంగా సన్నబియ్యం 84శాతం ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందజేయడమంటే ప్రజాధనాన్ని వృధాచేయడమే. బోగస్ రేషన్ కార్డులు తొలగించినా కేంద్రం ఇచ్చే ఆహారధాన్యాలు సుమారు 2 కోట్ల మందికి అంటే జనాభాలో 50శాతం మందికి సరిపోతాయి. అదనంగా రాష్ట్రం ప్రజాపంపిణీ వ్యవస్థపై ఏ విధమైన ఖర్చు చేయాల్సిన పని లేదు గత సంవత్సరం ప్రజాపంపిణీ వ్యవస్థ కొరకు 3 వేల కోట్లు ఖర్చు అయింది. ఇప్పుడు సన్నబియ్యం ఇస్తున్నారు కాబట్టి ఈ ఖర్చు 5 వేల కోట్ల వరకు చేరవచ్చు. రేషన్ కార్డు కొరకు అర్హత మొదట్లో గ్రామీణ ప్రాంతాలలో 2.5 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాల మెట్ట, అలాగే పట్టణ ప్రాంతాలలో సాలీనా ఆదాయం 1.5 లక్షల లోపుగా నిర్ణయించగాబీ దానిని 3.5 ఎకరాల మాగాణి, 7.5 ఎకరాల మెట్టకు పెంచారు. అలాగే పట్టణ ప్రాంతాలలో సాలీనా ఆదాయం 2 లక్షలకు పెంచారు. ప్రభుత్వ, ప్రైవేటు, పొరుగుసేవ ఉద్యోగులు, సెల్ఫ్ ఎంప్లాయిడ్ వ్యక్తులు, ప్రభుత్వ పెన్షన్‌దారులు వంటివారు రేషన్ కార్డు పొందడానికి అనర్హులు. నేడు తెలంగాణలో 90శాతం ఇళ్ళలో టీవీ, మోటారుసైకిల్ వంటివి ఉన్నాయి. పట్టణ ప్రాంతాలలో సేవారంగం, పొరుగు సేవలలో చాలామంది ఉపాధి పొందుతున్నారు ఈ మధ్య సుప్రీంకోర్టు... ప్రభుత్వాలు ఉచితాల పేరుతో ప్రజాధనం ఖర్చు చేస్తూ ప్రజలను సోమరిపోతులుగా చేస్తున్నది అన్నది. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాదులో స్థానికులు పనిచేయకపోవడంతో చాలామంది కూలీలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ పనిచేస్తున్నారు. అంటే సుప్రీంకోర్టు వారు చెప్పింది తెలంగాణకు వర్తిస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బోగస్ రేషన్ కార్డులు ఏరివేసి, రాష్ట్ర జనాభాలో 50శాతం జనాభాకు మాత్రమే రేషన్ అందేటట్లు చర్యలు తీసుకోవాలి. తెలంగాణలోని 84శాతం జనాభాకు కోటి రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం ఇవ్వడమంటే రాష్ట్ర ఖజానాపై పెనుభారం పడుతుంది. ప్రజలను సోమరిపోతులుగా మారుస్తుంది. ప్రస్తుతం కేంద్రం కోటి 92 లక్షల మందికి ఉచితంగా ఇచ్చే బియ్యం సరిపోతుంది. నేడు బియ్యం కన్నా పప్పు దినుసులు, వంట నూనె కోసం అధికంగా ఖర్చు చేయాల్సి వస్తున్నది. ఈ రెండూ కూడ తక్కువ ధరలో ఈ 50శాతం జనాభాకు ఇచ్చినా మేలే. ప్రభుత్వం ప్రజల ధనానికి ఒక కస్టోడియన్ మాత్రమే. రాజకీయ లబ్ధికై ప్రజాధనాన్ని ఖర్చు చేయడాన్ని ప్రజలు సమర్థించరు.

# టెలికాంలోకి మస్క్ ప్రవేశం ఉత్థానమా! పతనమా?

అమెరికన్ కుబేరుడు ఎలాన్ మస్క్ తాజాగా ఒక ప్రకటన చేస్తూ భారతదేశంలోని (రిలయన్స్) జియో, భారతి ఎయిర్‌టెల్ కంపెనీలతో తన స్పేస్-ఎక్స్, స్టార్ లింక్ కంపెనీ వాణిజ్య భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకొనున్నదని ప్రకటించాడు. ఈ ప్రకటన అనేక సందేహాలు రేకెత్తిస్తున్నది. ఇందులో రెండు ప్రధానమైన ప్రశ్నలు ఇమిడి ఉన్నాయి. 1. టెలికాం రంగంలో మరింత గుత్తాధిపత్యానికి దారి తీయనున్నదా? 2. అంతరిక్ష స్పెక్ట్రమ్‌ను వేలం వెయ్యకుండా స్టార్‌లింక్ కంపెనీకి కట్టబెట్టడం నిబంధనలను అతిక్రమించడం కాదా? అన్నిటికీ మించి కీలకమైన ఈ వనరును ఈ రకంగా వాణిజ్య కార్యకలాపాలకు కట్టబెట్టడం దేశ భద్రతకు, జాతీయ ప్రయోజనాలకు భంగం కాదా? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. టెలికాం రంగంలో జియో, ఎయిర్ టెల్ కంపెనీలే ఇప్పుడు దాదాపు 75 శాతం వాటా కలిగి ఉన్నాయి. తాజాగా ఈ రెండు కంపెనీలతో స్టార్ లింక్ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా మార్కెట్‌పై ఈ కంపెనీల గుత్తాధిపత్యం మరింత బలపడనున్నది. వొడా ఫోన్, బి.ఎస్.ఎన్.ఎల్ కంపెనీలు పై రెండు కంపెనీలకు ఎంత మాత్రం పోటీ ఇచ్చే పరిస్థితిలో లేవు. ఇలాంటి నేపథ్యంలో అంతరిక్ష స్పెక్ట్రమ్‌ను కేంద్ర ప్రభుత్వమే రెండు కంపెనీలకు ప్రాధాన్యతా కేటాయింపులు చెయ్యడం ద్వారా మార్కెట్‌లో ఆ రెండు కంపెనీలు మరింత బలపడడానికి నేరుగా సహకరించడం చట్టబద్ధమేనా? దీని మూలంగా వినియోగదారుల ప్రయోజనాలు దెబ్బతినవా? ఈ ఒప్పందం అమలయితే కీలకమైన కమ్యూనికేషన్ సేవల కోసం దేశంలోని రెండు ప్రధాన టెలికాం కంపెనీలు అమెరికన్ కంపెనీ మీద ఆధారపడాల్సి వస్తుంది. ఇది టెలికాం రంగంలో మన వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీసుకోవడం కాదా? స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వమే ఈ ఒప్పందం కుదుర్చుకోవడానికి సాధనంగా మారడం, కీలకమైన కమ్యూనికేషన్ల రంగాన్ని ఒక విదేశీ సంస్థకు అప్పచెప్పడం మోడీ ప్రభుత్వానికే చెల్లింది. 'స్టార్ లింక్ కంపెనీ వాటా స్వల్పమే కదా, అట్లాంటప్పుడు టెలికాం రంగం మీద దాని అధిపత్యం ఎలా ఏర్పడుతుంది?' అని కొంతమంది అడ్డు సవాళ్ళు విసురుతున్నారు. స్టార్‌లింక్ కంపెనీ వాటా ఎంత తక్కువయినా




ఉపగ్రహాలకు 'ఫీడ్' చేసేది ఆ కంపెనీయే కాబట్టి మొత్తం కమ్యూనికేషన్ల వ్యవస్థ మీద దాని నియంత్రణ ఉంటుంది. ఇహ ఇప్పుడు స్పెక్ట్రమ్ విషయానికి వద్దాం. 2జి స్పెక్ట్రమ్ లైసెన్సులను జారీ చేసినప్పుడు అది దేశంలోనే అతి పెద్ద కుంభకోణంగా చర్చ నడిచింది. సెక్ట్రమ్ అనేది కేవలం టెలికాం రంగానికే కాదు. టెలివిజన్ సేవలకు కూడా అత్యంత కీలకమైనది. సెక్ట్రమ్ అంటే విద్యుత్ అయస్కాంత క్షేత్రం అని మనం చిన్నప్పుడు స్కూలు పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నాం. ఈ విద్యుత్ అయస్కాంత క్షేత్రంలో రేడియో తరంగ దైర్ఘ్యాలు, కాంతి, ఎక్స్-రే, గామా కిరణాలు ఇమిడి ఉంటాయి. ఎక్సరే, గామా కిరణాలను 'మెడికల్ ఇమేజింగ్'లో వినియోగిస్తారు. టెలికాం రంగంలో 2జి నుండి 5జి సేవల వరకు రేడియో తరంగ దైర్ఘ్యాల మీద ఆధారపడాలి. ఇది 900 మెగా హెర్ట్‌జ్‌లు (హెర్ట్‌జ్ అంటే సెకను కాలంలో సంభవించే తరంగ దైర్ఘ్యాలు). అయితే 2జి సేవలకు, ఆపై క్రమంగా 5జి సేవలకు 26 గిగా హెర్ట్‌జ్‌లు అవసరం. ఆనాడు కేంద్ర కమ్యూనికేషన్లు, టెలికాం శాఖా మంత్రిగా ఉన్న ఎ. రాజా 2జి స్పెక్ట్రమ్‌ను వేలం పాట ద్వారా వివిధ కంపెనీలకు కేటాయించారు. అయినప్పటికీ ఈ కేటాయింపులలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో సుప్రీం కోర్టులో కేసులు నడిచాయి. ఈ కేసులను విచారించిన సుప్రీం కోర్టు "అత్యంత అరుదైన ప్రకృతి వనరు అయిన స్పెక్ట్రమ్ కేటాయింపులు పారదర్శకంగా, బహిరంగ వేలంలో అమ్మాల"ని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదనంతరం కేటాయించిన 3జి, 4జి, 5జిలు సుప్రీం ఆదేశాలకు లోబడి వేలంపాట ద్వారా కేటాయించారు. గత ఏడాది మే నెలలో మోడీ ప్రభుత్వం పరిపాలనా పద్ధతి ద్వారా స్పెక్ట్రమ్ కేటాయించాలని చేసిన ప్రయత్నాన్ని సుప్రీం కోర్టు నిలవరించింది. స్పెక్ట్రమ్‌ను వాణిజ్య సేవలు అందించడానికి వినియోగిస్తున్నారు కాబట్టి దానిని వేలంలో అమ్మి తీరాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలాంటిది ఇప్పుడు సుప్రీం ఆదేశాలను ఉల్లంఘించి మోడీ ప్రభుత్వం స్పెక్ట్రమ్‌ను వేలంపాట ద్వారా కాకుండా జియో, ఎయిర్‌టెల్ కంపెనీలకు ఎలా కేటాయించింది? ఇంకా ఆసక్తికరమైన అంశం ఏమిటంటే గతంలో ఇదే జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు ఉపగ్రహ ఆధారిత కమ్యూనికేషన్ సేవల్లో ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ కంపెనీ ప్రవేశాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. జియో కంపెనీ స్పెక్ట్రమ్‌ను బహిరంగ వేలం ద్వారా అమ్మాలని కోరింది. ఎయిర్‌టెల్ కంపెనీ మాత్రం పరిపాలనా పద్ధతిన కేటాయింపుకు అంగీకరించింది. కానీ స్టార్‌లింక్ కంపెనీ కోరుతున్నట్లు ఇరవయ్యేళ్ళ కాలానికి కాకుండా ఐదేళ్ళ కాలానికే కేటాయింపులు పరిమితం కావాలని కోరింది. ఇప్పటికే జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు వేర్వేరు కంపెనీలతో ఉపగ్రహ స్పెక్ట్రమ్ సేవల కోసం ఒప్పందాలు కుదుర్చుకుని ఉన్నాయి. జియో కంపెనీ లగ్జెంబర్గ్ లోని యస్.ఇ.యస్ కంపెనీతో ఎయిర్‌టెల్ కంపెనీ ఇ.యు టెలిశాట్ వన్ వెబ్ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందాలకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని అంతరిక్ష విభాగం ఐ.ఎన్-స్పేస్ ఇ ఆమోద ముద్ర కూడా వేసింది. తాజాగా ఈ రెండు భారతీయ కంపెనీలు స్టార్‌లింక్‌తో కుదుర్చుకున్న ఒప్పందాలలో స్పెక్ట్రమ్ వినియోగ రుసుం ఎంత చెల్లించనున్నాయనే అంశం గోప్యంగా ఉండిపోయింది. యస్.ఇ.యస్, వన్‌వెబ్ కంపెనీల కన్నా తక్కువ రుసుముకి స్టార్‌లింక్ తన సేవలు అందిస్తుందా లేక హై-స్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందిస్తున్నామనే పేరిట ఎక్కువ రుసుము వసూలు చెయ్యనున్నదా అనేది స్పష్టం చెయ్యాల్సిన అవసరం ఉన్నది. 2-జి సెక్ట్రమ్ కేసులో సుప్రీంకోర్టు వేలంపాట పోటీలో మాత్రమే స్పెక్ట్రమ్‌ను అమ్మాలని తీర్పు ఇచ్చింది కాబట్టి స్టార్ లింక్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో స్పెక్ట్రమ్ సేవలకు చెల్లించాల్సిన రుసుము ఎలా నిర్ణయించారు? ఎంతని నిర్ణయించారు?

# కార్మిక హక్కుల సాధన కోసం పోరాడుదాం

**-తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్**




**కేసముద్రం,ఏప్రిల్ 3, (తరంగాలు)**
కేసముద్రం మార్కెట్ యార్డ్, మిల్లులు మరియు ట్రేడింగ్ కంపెనీలో పనిచేసే దడువాయి,హమాలి, కూలీ , బండి హమాలి కార్మికుల పని కోల్పోతున్న దృశ్య కార్మికుల హక్కుల రక్షణకై హమాలీ యూనియన్ పట్టణ అధ్యక్షులు మిట్ట గడుపుల వెంకన్న,అధ్యక్షతన చేపట్టిన రాస్తారోకోను ఉద్దేశిస్తూ శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ కేసముద్రం మార్కెట్ యార్డుకు ఉన్నతమైనటువంటి పేరు కలిగిన మార్కెట్టు దేశంలోనే ప్రధానమంత్రి ఎక్సెంట్ అవార్డు పొందిన మార్కెట్ ను రక్షించుకుని కార్మికుల పని కోల్పోకుండా కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందని రైతుల క్రయవిక్రయాలు మార్కెట్లోనే జరిగే విధంగా చర్యలు తీసుకునే విధంగా అధికారులు ప్రత్యేక చొరవతో మార్కెట్ను కాపాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు వే బ్రిడ్జ్ ల వద్ద కాంటాలు జరగడం మూలాన దడ్వాయికి, హమాలికి కూలికి బండ్ల కార్మికులకు తీవ్రమైనటువంటి నష్టం జరుగుతున్నదున కార్మికుల ఐక్యమై హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఇదే పద్ధతి కొనసాగినట్లయితే కార్మికుల తరఫున నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం నాయకులు మండల అధ్యక్ష కార్యదర్శులు బట్టు నాగేశ్వరరావు కొట్టం అంజయ్య, ఐ ఎఫ్ టి యు నాయకులు బట్ట మేకల రాజు,బండి రాజు,దడువాయి యూనియన్ నాయకులు ఆంగోత్ మంగిలాలు, సింగిరెడ్డి కృష్ణ, నాగేంద్రబాబు, బేతి రాజు, మోటపోతుల శ్రీను, హమాలీ యూనియన్ నాయకులు బండి రాజు, ఎస్ కే జిలాని, అల్లం వెంకన్న, భూక్య బిచ్చ,ప్రవీణ్, సంజీవ, కాసుసూరయ్య, యాకయ్య, కూలి యూనియన్ నాయకులు సకినాల ఐలయ్య,రాధక్క, అంతు తార, సాంబ లక్ష్మి, నీల,ఏమి, జాటోత్ మంజుల, పిన్నోజు విజయ, బాదావత్ కవిత, బోడ తార, బులీ, బీహార్ కార్మికులు చందన్ కుమార్ యాదవ్, సోహన్ యాదవ్, జోగేంద్ర యాదవ్, కపిల్ యాదవ్, రాజేష్ యాదవ్, నందన్ కుమార్ యాదవ్, పప్పు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలయ్య, పయ్యావుల అనిల్, సురేష్, స్వామి, బానోత్ నాగు, దండు ఎల్లమ్మ, జయమ్మ, రజిత, అందే నీల, సుమతి, సోనా, సరస్వతి, వెంకన్న, ఈరియా, తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెట్టిపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు


**వెంకటేశ్వర్లు గౌడ్ పరిస్థితి విషమం**
**వరంగల్ ఆస్పత్రికి తరలింపు**

**గణపురం ఏప్రిల్ 03(తరంగాలు):**



గణపురం మండల కేంద్రానికి చెందిన గడ్డమీది వెంకటేశ్వర్లు గౌడ్ అనే గీత కార్మికుడు గురువారం ఉదయం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. వెంకటేశ్వర్లు గౌడ్ రోజువారి పనిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో పైకి వెళ్లిన అనంతరం జారీ కింద పడడంతో నడుముకు కాళ్లు చేతులకు తీవ్ర గాయాలు కావడంతో పాటు భుజం తొడ భాగంతో పాటు పక్కటెముకలు విరిగిపోవడంతో పరిస్థితి విషమంగా ఉంది. నిరుపేద గీత కార్మికుడైన వెంకటేశ్వర్లు గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని శివశంకర్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు బండి నాగరాజు గౌడ్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## చిన్నారిలు మేఘన వర్షిని లకు చిలువేరు సమ్మి గౌడ్ ఆశీర్వాదాలు



**కేసముద్రం,ఏప్రిల్ 03, (తరంగాలు)**
కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన గాదగోని వాణి-రమేష్, గాదగోని రవళి-నరేష్ దంపతుల కుమార్తెలు మేఘన,వర్షిని ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. సమ్మిగౌడ్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. చిన్నారులకు నూతన వస్త్రాలు బహుకరించి ఆ దేవుడి ఆశీస్సులు నిండు నూరేళ్లు ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్,సురేష్ గౌడ్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 3,(తరంగాలు)**



గురువారం ఉదయం వర్ధన్నపేట మండలం దివిటిపల్లి గ్రామానికి చెందిన జోగు ఉప్పలమ్మ జఫ్ఫార్గడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో ఉన్న తన బదువుల యొక్క ఫంక్షన్ కి హాజరు అయి తిరిగి అదే గ్రామానికి చెందిన కంజర్ల దయాకర్ ద్విచక్ర వాహనం పై కూర్చొని తన గ్రామానికి వెళ్తుండగా జాఫర్గడ్ గ్రామశివర్లో ద్విచక్ర వాహనానికి ఒక్కసారిగా కుక్క అడ్డు రాగ సడన్ బ్రేక్ వేయడం తో అదుపు తప్పి వెనకాల కూర్చున్న ఉప్పలమ్మ రోడ్డు పై పడడం తో తలకు గాయం అయి అక్కడిక్కడే మృతి చెందగా ఆమె కుమారుడు అయిన జోగు కళింగం ఇచ్చిన పిర్యాదు మేరకు జఫ్ఫార్గడ్ ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలి

**మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షులు పెండెల సంపత్ పటేల్**

**గణపురం ఏప్రిల్ 03(తరంగాలు):**



మున్నూరు కాపు సామాజిక వర్గం పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా మే నెలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు పెండెల సంపత్ పటేల్ గురువారం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ పరేడ్ మైదానంలో "మున్నూరు కాపు మహా గర్జన" పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నామని భారీ బహిరంగ సభను నిర్వహించడానికి ముందు ఏప్రిల్ 13న నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంపత్ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని ముఖ్య మున్నూరు కాపు నాయకులు, మున్నూరు కాపు ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు , జిల్లా కమిటీ అనుబంధ సంఘాల కమిటీలు ఉద్యోగ, యువజన, రైతు, మహిళ, విద్యార్థి , సాంకేతిక, సోషల్ మీడియా బాధ్యులు, మండల అధ్యక్ష ,కార్యదర్శులు గ్రామ అధ్యక్ష ,కార్యదర్శులు తప్పనిసరిగా పాల్గొనాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట





**-గణపురం సొసైటీ డైరెక్టర్ పూజారి రాజేందర్ గౌడ్**
**-ధర్మరావుపేటలో సన్న బియ్యం పథకం ప్రారంభం**

**గణపురం, ఏప్రిల్ 03 (తరంగాలు):**
నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గణపురం సొసైటీ డైరెక్టర్ పూజారి రాజేందర్ గౌడ్ ధర్మరావుపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు. జిలుపరపు సాయిలు,లు అన్నారు. గురువారం గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో డీలర్ నారగాని ఎల్ల స్వామి గౌడ్ రేషన్ షాప్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాల కోసం ఆహార భద్రత చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థికపరమైన లబ్ధి చేకూర్చాలని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న, ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందని అన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చడంతో పాటు ధనిక పేద తారతమ్య భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. పేదల ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ముదిరాజ్ అధ్యక్షులు ఆకుల సుభాష్ సొసైటీ డైరెక్టర్ పూజారి రాజేందర్ గౌడ్ ఆకుల సదానందం చింతరెడ్డి సమిరెడ్డి కొడారి బాబు యాదవ్ గండు శ్రీధర్, కేశెట్టి బాబు ఎర్రం మల్లయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్గో ద్వారా భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

**-ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి**
**కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్**




**కేసముద్రం, ఏప్రిల్ 03, (తరంగాలు)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో ఏప్రిల్ 6న సీతారాముల కళ్యాణం జరుగుతుండగా, ఈ కార్యక్రమానికి వెళ్లలేని భక్తుల కోసం స్వామివారి కళ్యాణ తలంబ్రాలను టిజీఎస్ఆర్టిసి కార్గో సేవల ద్వారా బుక్ చేసుకుని,వాటిని పొందవచ్చని కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్,తెలిపారు. గురువారం కేసముద్రంలో స్వామివారి కల్యాణానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ లోని కార్గో కార్యాలయంలో ముందస్తుగా భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాల కోసం రూ.151 చెల్లించి బుక్ చేసుకోవాలని తెలిపారు..మున్సిపాలిటీలోని, మండల కేంద్రంలోని ప్రజలందరూ ఆ సీతారాముల కరుణాకటాక్షాలు పొందాలని ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారుపూర్తి వివరాల కోసం కేసముద్రం కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వేలాద్రి సెల్ నెం 9154298968, కార్గో ఆఫీస్ నెంబర్ 9100477150, కేసముద్రం 91214 44477 నంబర్లను సంప్రదించాలని సూచించారు..

## కోనాపురం గ్రామంలో సన్న బియ్యం సంబరాలు

**-సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్**

**చెన్నారావుపేట ఏప్రిల్ 3 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి శ్రీనివాస్ ..చెన్నారావుపేట మండలం లోని కోనాపురం గ్రామాల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎమ్మార్వో మరియు చెన్నారావుపేట మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి మండల ఉపాధ్యక్షుడు నన్నేబోయిన రమేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్ తప్పెట రమేష్ మాజీ



ఎంపీటీసీ ఆవుల రాములు కిరణ్ గౌడ్ నారాయణ రెడ్డి కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు పురం మల్లయ్య యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి రాజశేఖర్ పోలేపల్లి బిక్షపతి మండల నర్సింహ రావులు లింగమూర్తి చారి అలువాల శీను కీసర రమేష్ ఐలయ్య వెల్దె రఘు యాకయ్య సదానందం శ్రీనివాస్ బుర్రి అశోక్ యువజన కాంగ్రెస్



నాయకులు మైదం రాకేష్ రాజేందర్ రంజిత్ పయిండ్ల యాకయ్య కర్రె రమేష్ సుకుమార్ రాజు శివ సిఈఒ చిట్టా రవి రేషన్ డీలర్ మాసాడి రమేష్ మహిళలుతదితరులు పాల్గొన్నారు....

## సెల్ ఫోన్లు దొరికితే పోలీస్ స్టేషన్ లో అప్పగించండి

ప్రజలు నూతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి

ఎస్ఐ రేఖ అశోక్

పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్ఐ



**గణపురం, ఏప్రిల్ 03(తరంగాలు):** ఎవరైనా పోగొట్టుకున్న సెల్ ఫోన్లు దొరికితే స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని నూతన టెక్నాలజీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు.ఇటీవల సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న బాధితులకు గురువారం పోలీస్ స్టేషన్ లో అందజేశారు. సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న వారిలో కర్కపల్లి గ్రామానికి చెందిన తూముల రాకేష్ బుర్రకాయలగూడెం కు చెందిన బూర రాములు గణపురం మండలం కేంద్రానికి చెందిన దండుగుల గణేష్ కొండాపూర్ కు చెందిన మామిడి జనార్దన్, బుద్దారం గ్రామానికి చెందిన మహమ్మద్ షబానా లు తమ ఫోన్లు పోయాయని పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా, గణపురం పోలీసులు మొబైల్ ఫోన్ లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రేఖ అశోక్ మాట్లాడుతూ ప్రజలకు మొబైల్స్ దొరికితే పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని అధునాతన టెక్నాలజీ నీ ఉపయోగించి మొబైల్స్ ను సులువుగా గుర్తించవచ్చని, దొరికిన మొబైల్స్ తమ వద్ద ఉంచుకోకుండా పోలీస్ స్టేషన్ లో అప్పగించి మంచి మనసును చాటుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్లు అందుకున్న వ్యక్తులు గణపురం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే మన కర్తవ్యం.

-నిజమైన అర్హులను గుర్తించండి పథకం అందించండి.



**కేసముద్రం, ఏప్రిల్03, (తరంగాలు)** ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ కమిటీ అధ్యక్షులతో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్,డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కేసముద్రం మండల ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు గ్రామ కమిటీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న నిజమైన అర్హులను ఎంపిక చేసి, ఇందిరమ్మ ఇల్లు పథకంలో ఉండేలాగా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలు ఎక్కడైనా నిర్లక్ష్యం చేసిన, పైసలు వసూలు చేసిన సహించేది లేదు అన్నారు.ప్రజలు ఖచ్చితమైన నమ్మకంతో ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత మనపై ఉందని వెల్లడించారు, న్యాయబద్ధంగా అభివృద్ధి,సంక్షేమం కోసంమే పనిచేయాలని మనం చేసే మంచి పైనే పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలిపారు.గడిచిన 15 నెలల కాలంలో జరిగిన అభివృద్ధి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, బండారు దయాకర్, ప్రాంతీయ అథారిటీ మెంబర్ రావుల మురళి, మార్కెట్ డైరెక్టర్ ఎండీ అయబ్ ఖాన్,మాజీ ఎంపీటీసీ బలు, మాజీ ఉపసర్పంచ్ నీరేటి కొమురయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమంను సందర్శించిన అడిషనల్ కలెక్టర్





**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 3,(తరంగాలు):** మండల కేంద్రం లోని మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమంను అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించడం జరిగింది. ఆశ్రమ పని తీరును పరిశీలించిన పిదప అల్వార్ బండా తండాలోని ఇందిరమ్మ ఇండ్లు మోడల్ గ్రామంగా ఎన్నికైన గ్రామాన్ని సందర్శించి అక్కడ లబ్దిదారులతో చర్చించి త్వరగా ఇండ్ల నిర్మాణ ప్రక్రియని ప్రారంభించాలని, త్వరగా పనులు పూర్తి చేయాలని అక్కడి లబ్ధిదారులకు సూచించడం జరిగింది. తర్వాత లక్ష్మి నాయక్ తండ గ్రామపంచాయతీలో కొత్తగా నిర్మిస్తున్నటువంటి అంగన్వాడి కేంద్రాన్ని దర్శించి రిపేర్ వర్క్ ని పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేసి



అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంట డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్, హౌసింగ్ (పీడీ), ఉపకార్యనిర్వాహక



ఇంజనీర్ (హౌసింగ్), మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సహాయక ఇంజనీరు (పి ఆర్), అంగన్వాడీ సూపర్వైజర్, మరియు సంబంధిత పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 03(తరంగాలు):** తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని ఆలేరు పట్టణ బిజెపి ఓంబీసీ మోర్చా అధ్యక్షుడు ఎగ్గిడి సంపత్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్ పి రోడ్ చౌరస్తాలో గల కొమురయ్య విగ్రహానికి పూలమాలవేసి వారిని స్మరించుకున్నారు. పెత్తందారులు దొరలు రజాకారులకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నందా గంగేష్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డెమాను నరేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు పూల హనుమంతు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సుక్క రాజు, భూత్ అధ్యక్షులు భోగ శివ, జూకంటి, ఎగ్గిడి సిద్ధులు, సంపత్, సీనియర్ నాయకులు చిమ్మి సిద్దులు, సుంకరి సృజన్, పరామణి స్వామి, చిట్టి మిల్ల సిద్ధులు, కందుకూరి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున తెలంగాణ తొలి అమరుడు కీ.శే. దొడ్డి కొమురయ్య 98 వ జయంతి వేడుకలను ఆత్మకూరు(ఎం) కురుమ సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గ్రామ కురుమ సంగం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు కురుమ, మండల కురుమ సంగం అధ్యక్షులు కోరే బిక్షపతి కురుమ,మాజీ అధ్యక్షులు కోరే బీరయ్య కురుమ, కనకయ్య కురుమ, మజ్జిగ నర్సయ్య కురుమ,జిల్లా నాయకులు జెట్ట యాదగిరి కురుమ, తదితర కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.


## మండల పరిషత్ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య జయంతి




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె రాములు నాయక్, ఎంపీఓ జూలూరు పద్మావతి,మండల పరిషత్ పర్యవేక్షకులు ఎలిమినేటి లోకేశ్వర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన డా.ర్యాకల



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో దొడ్డి కోమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సామాజికవేత్త బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్ కోమరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరులో కోమరయ్య పోరాటం గుర్తు చేస్తూ కొమురయ్యని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంజి సందీప్, పండుగ కిరణ్, బొమ్మరపు బాలరాజు, సోమని బాలయ్య, ర్యాకల నరసింహ, బిట్కూరి మహేష్, గుల్లని రాజు, ఎస్కె హేమత్, ఎస్కే యాకూబ్, బిట్కూరి రాము, డి భాస్కర్, బిట్కూరి బిక్షపతి, గుల్లని అశోక్, గుల్లని సంజయ్, గుల్లని మల్లేష్, సోమన మహేష్ ,కోట శ్రీనివాస్ గుండ్లపల్లి సుగుణాకర్, బిట్కూరి లోకేష్, చరణ్, ఎస్కే అమీర్, ఎడ్ల వెంకటేష్, ఎస్కె మహబూబ్ , తదితరులు పాల్గొన్నారు.

# చెలుకలపెల్లి సహస్రకు అక్షరాభ్యాసం చేసిన అంగన్వాడి టీచర్ దేవమ్మ.

**-బాలామృతం మరియు గుడ్లు పౌష్టికాహారం పిల్లలకి ఇవ్వడం వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది: అంగన్వాడీ టీచర్ ఎస్.దేవమ్మ.**



**చెన్నారావుపేట ఏప్రిల్ 3 ( తరంగాలు)**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడీ సెంటర్లో చెలుకలపెల్లి సహస్రకు ఘనంగా అక్షరాభ్యాసం నిర్వహించిన అంగన్వాడి టీచర్ దేవమ్మ. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపట పౌరులు పిల్లలని ఇప్పటి నుంచే ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలి పెరుగుతున్న సమయంలో వారికి సరైన పోషకవిలువలతో కూడిన ఆహారం అందించడం చాలా ముఖ్యం రాష్ట్ర ప్రభుత్వం సైతం ఇదే ఉద్దేశంతో చిన్నారులకు అంగన్వాడికేంద్రాల ద్వారా పోషకహారం అందజేస్తుంది. ఇందు కోసం ప్రత్యేకంగా బాలామృతం పంపిణీ చేస్తుంది. అంగన్వాడిలో నమోదైన చిన్నారులు బాలింతలు, గర్భిణీలకు, పౌష్టికాహారం ఆరు నెలల నుంచి మూడేళ్ల లోపు ఉన్న చిన్నారులకు ప్రత్యేకంగా పోషక విలువలు ఉండే బాలామృతం చిన్నారులకు తినిపించడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తిపెరుగుతుంది అంటూ అంగన్వాడీలో నమోదైన పిల్లలకు టీచర్దే వమ్మబాలామృతం మరియు గుడ్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే వస్తున్న అనారోగ్యాల దుష్ట పిల్లలు మట్టిలో ఆడుకొని అలాగే తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి కాబట్టి పిల్లలకు బయటఆడుకున్న ప్రతిసారి హ్యాండ్ వాష్చేయించడం వల్ల రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటూ అంగన్వాడి టీచర్ దేవమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు చిన్నారులకు అందించే పోషక పదార్థాల గురించి ఆమె పిల్లలకు తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. అనంతరం చెలుకలపెల్లి సహస్రకు ఈరోజు అనగా గురువారం నాడు తల్లిదండ్రులైన చెలుకలపెల్లి రవళి-రాజు ల సమక్షంలో మరియు అంగన్వాడి పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల, తులసి, శ్వేత,మౌనిక,శైలజ,రమాదేవి,రామ తదితరులు పాల్గొన్నారు.


# ఆలేరులో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 03(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మరియు పట్టణంలో గురువారం రోజు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్బంగా ఆలేరు పట్టణం మరియు ఆలేరు మండల కురుమ సంఘం అధ్యక్షులు మరియు కురుమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో రఘునాథపురం రోడ్డులోని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వెసి ఘనంగా నివాళులు అర్పించినారు.

# చల్లబడిన వాతావరణం





**-వేసవి తాపడంతో అల్లాడుతున్న ఆలేరు జనాలకు కాస్తంత ఉపశమనం**
**-కోతకు వచ్చిన పంటలకు భారీగా నష్టం**
**-ఎండుతున్న పంటలకు కాస్తంత జీవనాధారం**

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 03(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో గురువారం రోజు కొన్ని మండలాల్లో కురిసిన ఆకాల వర్షం వలన వేసవి తాపంతో అల్లాడుతున్న జనాలకు ఆకాల వర్షం వలన ఒక్కసారిగా వాతావరణం చల్లబడ్డది. దీనివలన కొంతమంది రైతులు ఇబ్బందులు పడినప్పటికీ గ్రామాల్లోని జనాలు చల్లటి వాతావరణం ఏర్పడంతో వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగి చల్లని గాలిని ఆస్వాదిస్తున్నారు. తుర్కపల్లి మండలం, ఆత్మకూరు (ఎం) మండలాల్లో భారీ వర్షం కురిసింది.ఎండుతున్న పంటలకు కాస్తంత



జీవితాన్ని అందించిన ఆకాల వర్షం. కోతకు వచ్చిన పంటలకు గింజలు రాలిపోయి నష్టం వాటిల్లిందని



ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు ఆకాల వర్షం వలన నష్టం వాటిల్లిన రైతుల ఆవేదన వర్ణనాతీతం.

# హెచ్ సి యు భూముల జోలికొస్తే ఊరుకునేది లేదు

**బి ఆర్ ఎస్ నేత యశిల్ గౌడ్**



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 03(తరంగాలు):**
ఎచ్ సి యూ భూములను ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టలనే నిర్ణయని వెనక్కి తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు జడల యశిల్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ సి యు కి సంబంధించిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మకానికి పెడితే సహించేది లేదన్నారు.స్థలాన్ని కాపాడడం కోసం పోరాటం చేస్తున్న హెచ్ సి యు విద్యార్థులపై పోలీసుల లాఠి చార్జ్ హెయమైన చర్య అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎచ్ సి యు భూముల వేలాన్ని ఆపాలని అన్నారు.

# ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన.

**-మంత్రి పొంగులేటి ....**



**పాలేరు ఆర్సీ 03ఎప్రిల్,(తరంగాలు).**
తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. మాట్లాడుతూ రైతులు తొందరపడి దళారులకు అమ్ముకోవద్దని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకి కొనుగోలు చేయడమే కాకుండా బోనస్ కూడా ఇస్తుందని తెలిపారు. రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రం దేశంలోనే రెండవ స్థానంలో ధాన్యం పండిచడంలో నిలిచిందని, కాళేశ్వరం లేకుండానే రికార్డు స్థాయిలో ధాన్యం పండించారని, రైతులకు ప్రభుత్వం అండదండగా నిలిచిందని అన్నారు. ఎక్కడ నీటి సమస్య రాకుండా చివరి పొలం వరకు నీటిని అందించామని అన్నారు. 25 లక్షల 65,000 మందికి రెండు లక్షల రుణమాఫీ అందించామని, క్వింటాలుకు 500 చొప్పున 1700 కోట్ల రూపాయలు బోనస్ చెల్లించామని తెలిపారు. రైతు భరోసా కింద 5 లక్షల 40వేల కోట్ల రూపాయలు అందించామని, మిగతావి కూడా త్వరలోనే ఇస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు పంటలు కలిపి 3 లక్షల టన్నులు పంట పండిందని, దొడ్డు బియ్యం వేరే దేశాలకు ఎగుమతి చేయడంతో పాటు సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల. సీతారాములు, సీడీసీ చైర్మన్ ఎర్రబోలు. సూర్యనారాయణ రెడ్డి, ఎండీ.హఫీజుద్దీన్, జొన్నలగడ్డ. రవి, జూకూరి. గోపాలరావు, బజ్జురి. వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ ఆర్. వెంకటరెడ్డి, అలింగ. లింగారెడ్డి, బిష్మాచారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధీర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు. బయ్యు. వినయ్, మండల అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించనీ ఉపాధ్యాయులకు మెమో అందజేసిన ఎంఈఓ




**కేసముద్రం, ఏప్రిల్ 03, (తరంగాలు)**
కేసముద్రం మండలంలోని రాజీవ్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల ప్రారంభ సమయానికి ఉపాధ్యాయులు హాజరు కాలేదని గ్రామస్థుల సమాచారం మేరకు, కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి, సమాచారం ఇవ్వగానే వెంటనే పాఠశాలను సందర్శించడం జరిగింది. ఆ పాఠశాలలో పనిచేయుచున్న ఇద్దరు ఉపాధ్యాయులు పద్మశ్రీ,మరియు రాజు, పాఠశాల సమయమునకు రాకుండా ఆలస్యంగా విధులకు హాజరైనట్లు నిర్ధారించుకొని, జిల్లా విద్యాశాఖాధికారి సూచనల మేరకు, సమయపాలన పాటించని ఇద్దరు ఉపాధ్యాయులకు సంజాయిషీ మెమో ఇవ్వడం ఇస్తూ.గురువారం రోజున వేతనము నిలుపుదల చేయడం జరిగింది.

# సరస్వతి విద్యాలయంలో దొడ్డి కొమురయ్య జయంతి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సరస్వతి ఇంగ్లీషు మీడియం విద్యాలయంలో గురువారం రోజు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమంలో అమీనాభి పాత్ర మరువలేనిది



**నర్సంపేట ఏప్రిల్ 03 తరంగాలు:** తెలంగాణ ఉద్యమ సమయంలో మహమ్మద్ అమీనాభి పాత్ర మరువలేనిదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు నెక్కొండ పట్టణ కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మహమ్మద్ అమీనాభి చిత్రపటానికి పెద్ది పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు అమీనాభి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని పెద్ది సుదర్శన్ రెడ్డి వారికి భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య మాజీ ఎంపీపీ రమేష్ కొమ్ము రమేష్ యాదవ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటుక సోమయ్య తో పాటు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**చెన్నారావుపేట ఏప్రిల్ 3 (తరంగాలు)** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని బాధిత కుటుంబానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ గురువారంపంపిణీచేశారు..చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ హరియా నాయక్ తండా కి చెందిన బాధవత్ అమ్రు అనారోగ్యానికి గురై ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందారు...ఈ మేరకు బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ 14 వేల రూపాయల చెక్కుని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావనిరమేష్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడ్య వెంకన్న మాజీ వార్డు సభ్యుడు ఇస్లావత్ స్వామి నాయక్ నాయకులు బాధవత్ వీరు బాధవత్ పెద్ద వీరు భూక్య సురేష్ బాధవత్ బాలు నాయక్ తేజవత్ భద్రు మాలోత్ పూల్ సింగ్ ఇస్లావత్ వీరు నాయక్ లావుడ్యా రాం సింగ్ తేజవత్ శివ కిషోర్ కరెడ్ల శివ బీమా నాయక్ దేవా నాయక్ గొడిశాల రాజు మల్లు లచ్చిరామ్ మహిళలు భద్రమ్మ లక్ష్మీ ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు..

# కుళ్లిన కోడిగుడ్లతో టి హెచ్ ఆర్ పిల్లలు తస్మాత్ జాగ్రత్త



**నల్లబెల్లి / మార్చి 03 తరంగాలు:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో అంగన్వాడిలో కుళ్ళిన కోడిగుడ్లు పంపిణీ అనే తరంగాలు లో వచ్చిన శీర్షిక కు సూపర్వైజర్ అరుణ స్పందించి లబ్ది దారురాలు ఇంటికి తీసుకెళ్లి పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ సమక్షంలో గుడ్డును పగలకొట్టి పరిశీలించగా గుడ్లు పాడై పోయినట్లుగా గుర్తిచడం జరిగింది. ఇట్టి విషయము అంగన్వాడీ సూపర్వైజర్ అరుణ 19వ తారీకు తీసుకోవాల్సిన గుడ్లు ఏప్రిల్ రెండో తారీకు తీసుకోవడం వల్ల గుడ్లు పాడైనవని అన్నారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు అంగన్వాడీ సెంటర్లకు నిత్యావసరకులను పంపిణీ చేస్తోంది. ఈ నిత్యావసర సరుకులు అందజేసేందుకు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్లు చేతివాటం చూపిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మండల కేంద్రంలోని అంగన్ వాడీ కేంద్రాలకు కుళ్లిన కోడిగుడ్లు కాంట్రాక్టర్లు సరఫరా చేస్తున్నారు. వీటిని తినలేక, లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. నాసిరకం కోడిగుడ్లు సరఫరా చేస్తు, అంగన్వాడీ టీచర్లు చెప్పినప్పటికీ విపిపించుకోకుండా వ్యవహరిస్తున్నారు. అధికారుల అండదండలతోనే కాంట్రాక్టర్లు ఇష్టారీతినా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని ఏండ్లుగా వారే ఏక చాత్రాధిపత్యంతో కొత్తవారికి ఛాన్స్ ఇవ్వకుండా టెండర్ను దక్కించుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారు. కుళ్లిన గుడ్లు వస్తున్నాయని ఫిర్యాదులు అందించినా పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కై కుళ్లిన గుడ్లు సరఫరా..**

అంగన్ వాడీ కేంద్రాలకు కోడిగుడ్లు సరఫరా చేసే ఏజెన్సీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. టెండర్లు చూపిన విధంగా కాకుండా కుళ్లిపోయిన గుడ్లు సరఫరా చేయడంతో టీచర్లకు తలనొప్పిగా మారింది. కుళ్లిపోయిన గుడ్లు సరఫరా చేయడంతో మాకు వద్దని ప్రజలు చెప్పినా పై అధికారి ఒత్తిడి మేరకు తీసుకొనక తప్పడం లేదు. గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ అధికారులు కుమ్మక్కై ఈ వ్యవహారం కొనసాగుతుంది. కేంద్రాలకు పంపిణీ చేసే గుడ్లు కుళ్లిపోయి నాసిరకంగా ఉంటున్నాయి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఏజెన్సీలో ఇష్టారీతిన వివరిస్తున్నాయి. కుళ్లిపోయిన కోడిగుడ్లను లోపంపై ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళు న్నామని ప్రజలు వాపోయారు.

నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు అన్ని అంగన్ వాడీ కేంద్రాల్లో కుళ్లిపోయిన గుడ్లు సరఫరా చేయడంతో గ్రామస్తులు ఆందోళన చేశారు. గ్రామస్తులు వారి ఇంటి ముందు బాలింతలు, గర్భిణీలు, చిన్నపిల్లలకు కుళ్లిన గుడ్లు ఇవ్వడంతో అదే రోజు గ్రామస్తులు వారి



ఇంటి వద్ద ఆ గుడ్లను పగులగొట్టి చూడగా కుళ్లిపోయినట్లు గుర్తించారు. ఇలా శిశువులకు, గర్భిణులకు, పౌష్టికాహారం రూపంలో అందజేసే గుడ్లు కుళ్లిపోయి ఉండటం ఏంటని గ్రామస్తులు ప్రశ్నించారు. ఆరోగ్యం పడితే వాళ్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. నెల రోజులైనప్పటికీ సూపర్వైజర్లు గాని, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి గాని, జిల్లా అధికారులు కానీ కాంట్రాక్టర్ పై ఇప్పటివరకు సందర్శించిన రోజులు లేవు. గుడ్లను పంపిణీ చేసే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగానే ఇలాంటి గుడ్లు పంపిణీ జరుగుతున్నాయని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని గ్రామస్తులు కోరుతున్నారు. అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన రోజు లేవని అధికారులు కాంట్రాక్టర్ కుమ్మకై కుళ్లిన గుడ్లు సరఫరా చేస్తున్నారన్నారు. అదేవిధంగా కొన్ని గ్రామాల్లో అంగన్ వాడీ సెంటర్ లో మండల సూపర్వైజర్లు తనిఖీ చేయకపోవడంతోనే ఇలాంటి జరుగుతున్నాయని పలువురు కోరుతున్నారు. సూపర్వైజర్లు తెలిపిన పట్టించుకున్న పాపాన లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఆరోపణలొచ్చిన చర్యలు శూన్యం...**

అంగన్వాడీ కేంద్రాలకు కొన్ని ఏళ్ల నుంచి నల్లబెల్లి మండలం కు గుడ్లను సరఫరా చేస్తున్నారన్నారు. ఎక్కడి కాంట్రాక్టర్ నిబంధనలకు ఏమాత్రము పట్టించుకోవడం లేదు. కుళ్లిపోయిన గుడ్లను కూడా సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకున్న దాఖలు లేవు. దీంతో నిత్యము ఎక్కడ ఒకచోట ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. దీంతో పాటు నర్సంపేట నియోజకవర్గంలో కుళ్లిన గుడ్లు సరఫరా చేస్తున్నారని పలుమార్లు ఫిర్యాదు చేశారు. అయినా వీరిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారడంతో చూసి చూడనట్లు వదిలేస్తారని ఆరోపణ వస్తున్నాయి. టెండర్లు వేసే సమయంలో రూల్స్ పాటిస్తామని ఒప్పందం చేసుకుని, ఆ తర్వాత తమకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. అంగన్వాడీ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోడిగుడ్లు సరఫరా చేస్తున్న కాంటాక్ట్ ని బ్లాక్ లిస్టులో పెట్టాలని నల్లబెల్లి మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**కేంద్రాలపై పర్యవేక్షణ కరువు...!**

నర్సంపేట డివిజన్ అంగన్ వాడీ కేంద్రాలను పర్యవేక్షించాల్సిన సూపర్ వైజర్లు, సీడీపీఓ తనిఖీలు చేపట్టకుండానే అంగన్ వాడీ కేంద్రాల్లో వస్తువులు వినియోగమైనట్లు సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు విశ్వసనీయంగా సమాచారం. వీటి ఆధారంగానే నియోజకవర్గంలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అధికారులకు మామూళ్లు అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారుల కనుసన్నుల్లోనే ఈ అక్రమ వ్యవహారమంతా కొనసాగుతున్నది. కుళ్ళిన కోడిగుడ్లు, కాలం చెల్లిన పాల ప్యాకెట్లు, బాలామృతం నిత్యావసర సరుకులతో కిషోర్ బాలికలకు, గర్భిణీలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు అంగన్ వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పేరిట అందిస్తున్నారు.కాలం చెల్లిన వస్తువులు కుళ్లిన కోడిగుడ్డు వలన కొన్నిచోట్ల బాలింతలు, గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలు, 0–6 బాలికలకు ఈ పౌష్టికాహారం పేరిట అందిన ఆహారం వల్ల అనారోగ్యానికి గురైనట్లు సమాచారం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామీణ ప్రాంత గర్భిణులకు, కిశోర బాలికలకు, బాలింతలకు, బాల బాలికలకు పౌష్టికాహారం అందించాలన్న సదుద్దేశంతో అంగన్ వాడీ కేంద్రాలు ప్రారంభిస్తే, అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మకై, అక్రమాలకు పాల్పడుతున్నారు.

# మాదిగ జేపీసీ మండల నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షులుగా మంద చిన్ను...**

**-ప్రధాన కార్యదర్శిగా ములుగురి స్వామి...**

**చెన్నారావుపేట ఏప్రిల్ 3 (తరంగాలు)** చెన్నారావుపేట మండల కేంద్రంలోని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మాన్యశ్రీ పిడమర్తి రవి అన్నగారు రాష్ట్ర అధ్యక్షులు బొల్లికొండ వీరేందర్ అన్న, కొడారి వినాయకరావు ,ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి నర్మెట యాదగిరి ,నర్సంపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొయ్యల భాస్కర్, మంద విజయ్ ఆధ్వర్యంలో మాదిగ జేఏసీ నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా తిమ్మరాయన్



పహాడ్ గ్రామానికి చెందిన మంద చిన్ను ,జోజిపేట నారాయణ తండా కు చెందిన ములుగురి స్వామి, ఉపాధ్యక్షులుగా ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన అర్కాల రాజేందర్, సహాయ కార్యదర్శి జల్లి గ్రామానికి చెందిన ఎర్ర సాగర్, ఉపాధ్యక్షులు జన్ను నరేష్, అమీనాబాద్ కార్యదర్శిగా ఖాదర్ పేట గ్రామానికి చెందిన తుమ్మలపల్లి అనిల్, కోనపురం గ్రామానికి చెందిన బుర్రి అశోక్, కోశాధికారిగా నియమించడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా ఇసంపెల్లి ఐలయ్య, ముఖ్య సలహాదారులుగా కన్నం సత్య పుటికల ప్రభాకర్, ఈ కార్యక్రమంలో చింతల రాములు వడ్లకొండ సంజీవ సింగారపు విజయ్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

# యువత తమ ఆలోచనలకు అనుగుణంగా స్వయం ఉపాధిలో సమృద్ధి సాధించాలి

**ఆమనగల్. ఏప్రిల్ 3 తరంగాలు ప్రతినిధి** మాజీ ఎంపీపీ అనిత విజయ్ ఆమనగల్లు మండల కేంద్రం లో ఎమ్మార్వో ఆఫీస్ పక్కన మేడిగడ్డ గ్రామ పంచాయతీకి చెందిన జయేందర్ నాయక్ జయేంద్ర ధరణి పోర్టల్ కమ్యూనికేషన్ షాప్ ను ఓపెన్ చేయడం జరిగింది ఈ ధరణి పోర్టల్ కమ్యూనికేషన్ ద్వారా ధరణి పోర్టల్ మరియు ఆధార్ కార్డు పాన్ కార్డు జిరాక్స్ సంబంధించిన పనులు చేయబడును. ఈ సందర్భంగా ఎంపీపీ మాజీ ఎంపీపీ అనిత మాట్లాడుతూ యువత తమకు నచ్చిన రంగాలలో ఉన్నత



స్థానాలను చేరుకోవాలంటే తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని స్వయం సమృద్ధి సాధించాలని కోరారు.యువత ఆర్థికంగా ఎదిగినప్పుడే అన్ని రంగాలలో రాణించగలరు. కావున తమకు నచ్చిన రంగాన్ని న ఎంచుకొని ఆర్థికంగా స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడిగడ్డ గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్ మరియు మీసేవ కేంద్రం కోటేష్, భిచ్యా నాయక్ ,మేడిగడ్డకు యువకులు జయరాం , రాజ్ కుమార్ , లాలు, రమేష్ , కుమార్ , రఘు, మల్లేష్ , సునీల్పాల్గొనడం జరిగింది

# రహదారి బంగ్లాలో జిల్లా కాంగ్రెసు పార్టీ సమావేశం






### -జైబాపు జైభీం జైసంవిధాన్ పైన శిక్షణతో అవగాహన కల్పనా

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం రోజున మండల కోఆర్డినేటర్ టౌన్ కోఆర్డినేటర్లుగా 15 మంది నియమించిన డిసిసి అధ్యక్షులు ఆడెం సంజీవరెడ్డి.మండల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు సమావేశం డిసిసి అధ్యక్షులు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆడం సంజీవరెడ్డి మరియు భువనగిరి అసెంబ్లీ ఆలేరు అసెంబ్లీ కోఆర్డినేటర్ సంధ్య రెడ్డిల ఆధ్వర్యంలో జిల్లా మండల టౌన్ ప్రెసిడెంట్లు కోఆర్డినేటర్స్ నాయకులతో మీటింగ్ ఏర్పాటు చేసినారు. తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాలతో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియమించిన భువనగిరి అసెంబ్లీ ఆలేరు అసెంబ్లీ రాష్ట్ర కోఆర్డినేటర్ సంధ్యా రెడ్డి మాట్లాడుతూ మండల కోఆర్డినేటర్స్ టౌన్ కోఆర్డినేటర్స్ మండల అధ్యక్షులు అభియాన్ పాదయాత్ర విజయవంతం చేయాలి. ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డిల సహకారంతో పాదయాత్ర విజయవంతం చేయాలని ప్రతి గ్రామంలో మండలాల్లో ప్రతి మండలం టౌన్ వార్డులు గ్రామ పట్టణాల్లో జై బాపూ జై భీమ్ ఈ సంవిధాన నినాదాలతో జిల్లా వ్యాప్తంగా సంవత్సరం పాటు ప్రతి గ్రామంలో మండలంలో జై భీమ్ నినాదంతో ప్రజలు మమేకంతో ముందుకెళ్ళాలనీ కాంగ్రెస్ పార్టీ చరిత్రను ప్రతిష్టిస్తాం రోజుకు రెండు గ్రామాలుగాని వార్డులు గాని పాదయాత్రలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాలతో ప్రజలతో కార్యకర్తలతో మమేకమై సమస్యలు తెలుసుకొని మన రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకెళ్లి అలాగే బీసీ రిజర్వేషన్ 42% అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా ఎస్సీ వర్గీకరణ చేసిన సందర్భంగా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం చేయాలని కోరినారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో విపత్కర పరిస్థితిలో కాంగ్రెసు పార్టీ ఎదుర్కొంటుంది. గత పది సంవత్సరాలుపైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది. దేశ ప్రజలకు సమాన హక్కులు సమనన్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ నేటి బిజెపి పాలకులు తీరు తీవ్రంగా ఆక్షేపనీయంగా ఉంది. రాజ్యాంగం ఇచ్చిన మాత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టుబొట్టు తిండి పూజ అన్నిటిపై ఆకాంక్షలు పెడుతూ ప్రజా హక్కులకు భంగం కలిగిస్తున్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి భారతీయునిపై ఉన్నది. అందుకే మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం. మనకు అహింస శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్ముని స్మరించుకుందాం. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడలేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించాల్సిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం. అందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాల ఉద్దేశం. ప్రతిజ్ఞ కార్యక్రమం కూడా ఉన్నది. భారతీయులైన మేము రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైందిగా ప్రపంచంలో గొప్ప రాజ్యాంగంగా భావిస్తాం మాకు సర్వ బహుమత లౌకిక ప్రజాస్వామ్యం గణతంత్ర రాజ్యాంగాన్ని నిర్మించుకుని దానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన బావ ప్రకటన అంతస్తులోనూ అవకాశంలోనూ సమానత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్ణ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన బేధాలు లేకుండా అందరికీ సమాన హక్కుల బాధ్యతలు రాజ్యాంగాన్ని కల్పించింది. ఇటీవల పరిణామాలు రాజ్యాంగ స్ఫూర్తినీ దెబ్బతీస్తున్న ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతి నెలకొల్పుతున్నాయి. విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం విదేశీయులను రెచ్చగొడుతున్నాయి.ఇలాంటి తరుణంలో శాంతి ఆహింసలను మూల సూత్రంగా మనకు బోధించిన మహాత్ముని స్ఫూర్తిగా మనుషులంతా ఒకటే రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలుపరుస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో హర్నిశలు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ డిసిసి అధ్యక్షులు ఆడం సంజీవరెడ్డికి సన్మానం అలాగే రాష్ట్ర పిసిసి కోఆర్డినేటర్ సంధ్య రెడ్డికి స్వాగతం పలికినం ఈ కార్యక్రమాన్ని భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి బోనగిరి టౌన్ అధ్యక్షులు కూర వెంకటేష్ పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బర్రె జాంగిర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మండల అధ్యక్షులు కావున అధ్యక్షులు డిసిసి అధ్యక్షులు మండల టౌన్ కోఆర్డినేటర్స్ గా నియమించినారు భువనగిరి పట్టణ కోఆర్డినేటర్ గా కవిత గౌడ్ ఆలేర్ పట్టణ కోఆర్డినేటర్ గా పిట్టల బాలరాజు మండల కోఆర్డినేటర్ బోనగిరి భరత్ గౌడ్ బొమ్మలరామారం కోఆర్డినేటర్ గా వెంకట్ నాయక్ యాదగిరిగుట్ట టౌన్ కోఆర్డినేటర్ గా బి శ్రీనివాస్ మండల్ యాదగిరిగుట్ట చిక్క స్వామి ఆలేరు మండల్ జక్కజంగారెడ్డి రాజపేట్ వి వెంకటేష్ ఆత్మకూర్ గూడూరు నిఖిల్ రెడ్డి,గుండాల తోట శ్రీనివాస్ తుర్కపల్లి కె సాయి బీబీనగర్ మండల్ సాగర్ రెడ్డి వలిగొండ మండలం పి నారాయణ పోచంపల్లి కే శ్రీనివాస్ వారందరికీ కోఆర్డినేటర్ బాధ్యతలు ఇచ్చినారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

# నవోదయ ప్రవేశ పరీక్షలో శ్రేయస్ ప్రతిభ



**గణపురం,ఏప్రిల్ (తరంగాలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బొట్ల శ్రేయస్(బిట్టు) జేఎన్వీఎస్టీ (జవహర్ నవోదయ విద్యాలయ సమితి టెస్టు) 2025 6వ తరగతి ప్రవేశపరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచాడు. తన ప్రతిభ ఆధారంగా 6వ తరగతిలో ప్రవేశానికి ఎంపికయ్యాడు. గాంధీనగర్ గ్రామానికి చెందిన బొట్ల సురేష్ సుజిత దంపతుల చిన్న కుమారుడ్కైన శ్రేయస్ భూపాలపల్లిలోని మాంటిస్సోరి పాఠశాలలో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్నాడు. కాగా, నవోదయ విద్యాలయానికి ఎంపికైన చిన్నారి శ్రేయస్‌ను పాఠశాల యాజమాన్యంతో పాటు కుటుంబసభ్యులు, స్థానికులు, బంధుమిత్రులు అభినందించారు. ప్రతిష్టాత్మకంగా భావించే నవోదయ విద్యాలయానికి శ్రేయస్ ఎంపికవడంపై వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన పెద్ది





**నర్సంపేట ఏప్రిల్ 03 తరంగాలు:** దుగ్గొండి మండలంలోని పలు గ్రామాలలో మరణించిన మృతుల కుటుంబ సభ్యులను గురువారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ ఊరటి మహిపాల్ రెడ్డి తండ్రి కొమ్మాలురెడ్డి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు అనంతరం రేకంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మంద శ్రీనివాస్ తల్లి మంద లక్ష్మి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పెద్ది పరామర్శించారు బి.ఆర్.ఎస్ మండల నాయకులు మోర్తాల నరసింహరావు తల్లి మోర్తాల మల్లబాయి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు పై కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వరరావు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాజీ మార్కెట్ చైర్మన్ మొగిలి మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు మండల పార్టీ ముఖ్య నాయకులు క్లస్టర్ బాధ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మన ఊరు మన అభివృద్ధి అనేసిద్ధాంతంతో సేవలు చేస్తున్నవెంకటయ్య

**మాడుగుల.ఏప్రిల్ 3. తరంగాలు ప్రతినిధి** మహాత్మా గాంధీ గ్రామాలే దేశాన్ని పట్టుకొమ్మలన్న సిద్ధాంతంతో గ్రామంలో ఎన్నో సేవలు చేస్తున్న వెంకటయ్య గౌడ్ మాడుగుల మండలం కలకొండ గ్రామంలో జనని ఫౌండేషన్ పేరుతో గ్రామాభివృద్ధికి నాంది పలుకుతున్నాడు. అతను రాజకీయ నాయకుడు కాదు.అణగారిన వర్గం నుండి వచ్చిన సాధారణ వ్యక్తి.రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం,గ్రామం కోసం- గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్నాడు. అతనే మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన వెంకటయ్య గౌడ్.ఆయన ప్రధానంగా మన ఊరు- మన అభివృద్ధి అనే నినాదంతో ముందుకు సాగుతున్నాడు.ఇంకా వెంకటయ్యగౌడ్.మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం డబ్బుకు వెనకాడకుండా తన సొంత నిధులతోగ్రామఅభివృద్ధినిచేస్తున్నాడు.తనను చూసి తనతోపాటు గ్రామ నాయకులు, పెద్దలు,యువకులు ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడదామన్నారు. మహాత్మా గాంధీ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని ఆనాడు చెప్పారన్నారు. తన కూతురు జనని జ్ఞాపకారంగా జనని ఫౌండేషన్ ద్వారా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో నిరుపయోగంగా ఉన్నటువంటి మూత్రశాలలను గత పాలకులు మూత్రశాలలను నిర్మించమని పాఠశాల యాజమాన్యం కోరగా వారు స్పందించకపోవడంతో తన వంతుగా నాలుగు



మూత్రశాలలను నిర్మించాను. అలాగే పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్యాడ్ లు,పెన్నులు అందించడం జరిగింది. అదేవిధంగా జనని స్మార్థకార్థముగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించాము. టోర్నమెంటులో గెలుపొందిన మొదటి జట్టుకు ప్రథమ బహుమతిగా రూ. 21,000/-,ద్వితీయ బహుమతిగారూ. 16,000/- అందించడం జరిగింది.తమ గ్రామంలో గత 15సంవత్సరాలుగా గొడవలకు అశాంతికి నిలయముగా ఉండేది. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు మాడుగుల పోలీసు వారు తనను సంప్రదించగా తనవంతుగా కలకొండ గ్రామంలో 24 సీసీ కెమెరాలను శాంతి భద్రతల కోసం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నటువంటి కలకొండ - శనగలగుట్ట 3 కిలోమీటర్లు ఉన్నటువంటి ఈ రోడ్డును మట్టి పోసి చెదును చేయడం జరిగింది.కలకొండ - మాడుగుల రోడ్డు 7 కిలోమీటర్ల వరకు రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లను తన సొంత నిధులతో తొలగించాను.గ్రామాల్లో గ్రామాల పేర్లతో ఉండేటటు వంటి గ్రామాల పేర్లతో సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామంలో మరణించిన లేదా ప్రమాదం సంభవించి ఆర్థికఇబ్బందులతో ఉన్నకుటుంబాలకు నేనున్నానంటూ తనవంతుగా ప్రతి కుటుంబానికి ఇప్పటికి వరకు రూ.5,000/- చొప్పున దాదాపు 30 కుటుంబాలకు ఆర్థికసాయం అందచేస్తున్నాను. నిరంతరం గ్రామం కోసం,గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని అందుకు గాను తనకు రూ.2,40,000 /- లతో జనని ఫౌండేషన్ పేరుతో తను పుట్టిన గడ్డకు,గ్రామం మీద ఉన్న ప్రేమతో ఏదో ఒకటి చేయాలని గ్రామ అభివృద్ధి చేయాలని దృఢ నిశ్చయంతో ముందుకు వెళ్తున్నాను.రాబోయే కాలంలో గ్రామ ప్రజలు తనను దీవించాలని,మరింత గ్రామాభివృద్ధికి తనతోపాటు అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## నేడు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆత్మకూరు(ఎం)మండల పర్యటన వివరాలు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నేడు ఆత్మకూరు(ఎం) మండలంలో పర్యటిస్తున్నారు.పర్యటనకు సంబంధించిన వివరాలు(1) ఉదయం 9:30 నిమిషాలకు ఆత్మకూరు(ఎం)తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు.(2)ఉదయం 10:00 గంటలకు ఆత్మకూరు(ఎం) పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద ఉన్న రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణి చేస్తారు.(3)ఉదయం 11:00 గంటలకు ఆత్మకూరు(ఎం)పట్టణ కేంద్రంలోని వైబీఆర్ ఫంక్షన్ హాల్లో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో పాల్గొంటారు.(4)మధ్యాహ్నం 01:00 గం.లకు పల్లెర్ల గ్రామంలో పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు.(5)మధ్యాహ్నం 02:00 గం.లకు లింగరాజుపల్లి గ్రామంలో పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెసు పార్టీ మండల కమిటీ, యూత్, ఎన్ఎస్యూఐ, వివిధ శ్రేణుల నాయకులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి తెలిపారు.

ఎడిటర్ : రత్నం వాగరాజా జాతీయ దిన పత్రిక తరంగాలు RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# సన్న బియ్యం పంపిణీ ఒక గొప్ప పథకం

## మాజీ జెడ్పీటీసీ సర్వాణి సరోజ మల్లేశం



**టేక్మాల్ ,ప్రేప్రిల్ 3 తరంగాలు** టేక్మాల్ మండల పరిధిలోని తంప్లూర్ గ్రామంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు స్వరూపరాణి ఎల్లయ్య గారి ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం బీద ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించాలని మా ప్రియతమ నాయకులు పేద ప్రజల పెన్నిది బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ పథకం ప్రారంభించడం చారిత్రాత్మక విషయం అని పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యుల దామోదర్ రాజనర్సింహ గారి అధ్యర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా మరియు ఆందోల్ నియోజకవర్గం ప్రగతిలో దూసుకెళ్తుందని టేక్మల్ మండల తాజా మాజీ జెడ్పీటీసీ సర్వణి సరోజ మల్లేశం గారు అన్నారు .ఈ కార్యక్రమంలో టేక్మల్ మండల మాజీ ఎంపీపీ కొట్టి నారాయణ, మాజీ సర్పంచ్ కొండ నాగయ్య,మాజీ ఎంపీటీసీ కొండ రవి బాబు,PACS డైరెక్టర్ సర్వాణి చిన్న మల్లేశం, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తుకారాం గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పఠాన్ యాదుల్ ,కాంగ్రెస్ నాయకులు ఖలీల్ ,రాజాగౌడ్ ,కొట్టి ప్రవీణ్ , శాదుల్, వసీమ్ , శ్రీనప్ప , యాదగౌడ్,సాయిబాబు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం ప్రారంభించిన పంచాయతీ సెక్రెటరీ



**టేక్మాల్, ఏప్రిల్ 3 తరంగాలు** టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో సన్న బియ్యం పథకాన్ని పంచాయతీ సెక్రటరీ కే మౌనిక ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్నటువంటి సన్నబియ్యం పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ కలాలి భూపాల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చీలపల్లి రవిశంకర్ ,కంకర చెన్నయ్య, దప్పు పెంటయ్య , కంకర కృష్ణ భవాని అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ గారిని కలిసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య




**వరంగల్, ఏప్రిల్ 3 తరంగాలు** సీపీపీ చైర్ పర్సన్ సోనియాగాంధీ గారిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా సోనియా గాంధీ ని ఎంపీ డా. కడియం కావ్య కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ నగర ప్రగతి పై చర్చించారు.

# సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**ఏప్రిల్ 3 తరంగాలు వెంకటాపురం** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని వెంకటాపురం మండలంలో ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు గురువారం ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంపన్నులకు సామాన్యులకు ఒకే రకమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మొదలుపెట్టారని ప్రభుత్వం అమలు పరు స్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని, అర్హులైన వారికి అందే విధంగా అధికారులు చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంబాబు తో పాటు మండల తాసిల్దార్ లక్ష్మీరాజయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్ర ప్రసాద్, మండల పంచాయతీ అధికారి హనుమంతరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రాధాకృష్ణ ట్రస్టు ద్వారా నిర్మించిన ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన హరీష్ రావు.

## రేవంత్ రెడ్డి కూలగొట్టుడు తప్ప కట్టుడు తెల్వని ఏకైక సీఎం.మంత్రి హరీష్ రావు నిప్పులు చెరిగారు



**కడ్తాల్.ఏప్రిల్ 3 తరంగాలు ప్రతినిధి** పేదింటి కలను సహకారం చేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలను మాజీమంత్రి, సిద్దిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తోటు మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిలు అభినందించారు.కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో గత ఏడాది రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఇంటిని గురువారం హరీష్ రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పేద ప్రజలకు తన ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను కొని ఆడారు. మున్ముందు తన ట్రస్ట్ పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. అనంతరం సిరికొండ గ్రామ పంచాయతీ పరిధిలో బోయిన్ గుట్ట తండాలో సేవాలాల్ మహారాజ్, అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం సభలో పాల్గొన్న హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు జరిగారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే హరిగోశలు పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో అరహామీ కూడా నెరవేర్చలేదని పండిపడ్డారు. తెలంగాణ ప్రజలను అనేక హరిగోశలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు ఉంటాయని పైరయ్యారు. ప్రజా పాలనను గాలికి వదిలి తన కుటుంబ ఆదాయాన్ని పెంచుకుంటున్నాడని సూచించారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి బందోబస్తు లేకుండా బోయిన గుట్ట తండకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సర్కార్ ది మాయ మాటలు తప్ప చేతలు ఒక్కటి లేదని అన్నారు. ప్రజలను మోసం చేసింది కాకుండా చివరికి దేవుళ్ళను కూడా ఒట్టేసి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్ జడ్పిటిసిలు ఉప్పల వెంకటేష్, అనురాధపత్యా నాయక్, విజితా రెడ్డి, మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలోనే చరిత్రాత్మక నిర్ణయం





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు పౌర సరఫరాల శాఖ రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం 23వ వార్డు తాజామాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో గురువారం రోజు నిర్వహించిన కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్ ,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని వార్డులోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో 10 లక్షల రేషన్ కార్డుల ద్వారా మూడు కోట్ల మందికి పైచిలుకు ప్రజలకు గురువారం రోజు సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రాత్మకం. దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రివర్గ సభ్యులందరూ నిరంతరం శ్రమిస్తూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఒక వైపు రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్న ప్రజల ఆకలి తీర్చాలని సంకల్పంతో దేశంలోనే తెలంగాణ ప్రజలకు కొత్తగా పది లక్షల రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం ఇవ్వడం, ఐదు లక్షల మందికి నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద 6000 కోట్ల రుణాలు ఇవ్వడం, 60 వేల మందికి నూతనంగా ఉద్యోగాలు కల్పించడం ఇంకా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధికి జోడెద్దులుగా ముందుకు తీసుకుపోవడం జరుగుతుందని అన్నారు. అతిత్వరలోనే ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించడం రేషన్ కార్డులను అందించే కార్యక్రమం జరుగుతుందని ఇప్పటికే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 కు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పెంచి పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేసుకొనేటట్లుగా వెసులు బాటు కల్పించడం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుషపాక బిక్షపతి, నర్సింగరావు, మల్లేష్, అనిల్, బర్రె ప్రభాకర్, గంగారం రమేష్, స్వామి, తోట మహేందర్, నువ్వుల రాజు, పార్వతమ్మ, సునీత, లావణ్య, లక్ష్మి, మంజుల, పద్మ ,సుజాత, కృష్ణవేణి ,హేమలత, ఎల్లమ్మ, ఝాన్సీ, మమత ,లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లాభదాయకం



**జగిత్యాల ,ఏప్రిల్ 3 తరంగాలు** ఇబ్రహీంపట్నం మండలంలోని మూలరాంపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమ నీ నిర్వహించారు రైతులతో ఆయిల్ ఫామ్ పంట సాగు వల్ల ప్రభుత్వం అందిస్తున్న రాయితీ మరియు ఆయిల్ ఫామ్ సాగులో ఇతర పంటలతో పోల్చితే వచ్చే లాభాలు గురించి మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్,మరియు వ్యవసాయ విస్తారణ అధికారులు సాగర్, రవళిక, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి అక్షయ్ వివరించారు ఒక్క మొక్క ధర రూ. 193, అయితే రైతులు రూ. 20 మాత్రమే చెల్లించాలి. మిగిలిన మొత్తం ప్రభుత్వం భరిస్తుంది.ఎకరానికి 57 మొక్కలు. (రైతు వాటా: రూ. 1140)4 సంవత్సరాల పాటు ఎకరానికి రూ. 4200 నేరుగా రైతుల ఖాతాలో జమ.డ్రిప్ సాగుకు 80%-100% రాయితీ.3 ఏళ్ల తర్వాత దిగుబడి ప్రారంభమై 25 సంవత్సరాలు కొనసాగుతుంది.తొలి 3 ఏళ్లలో కూరగాయలు, వేరుశనగ, ప్రత్తి, మినుములు వంటి అంతర పంటలు సాగు చేయవచ్చు. (వరి, చెరుకు అనుమతి లేదు.)4వ సంవత్సరం తర్వాత కోకో, మిరియాలు, పశుసంవర్ధకం ద్వారా అదనపు ఆదాయం.రూ. 10,000-15,000 పెట్టుబడితో, ఎకరానికి 10 టన్నుల దిగుబడి, రూ. 1.30 లక్షల ఆదాయం.దరఖాస్తు విధానం: రైతులు ఆధార్, బ్యాంకు పాస్ బుక్, పట్టాదారు పాసు పుస్తకం/1-బి కాపీ, 2 పాస్‌పోర్ట్ ఫోటోలతో పాటు డీడీ చిరునామా: డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ మరియు సీరికల్చర్ ఆఫీసర్ జగిత్యాల ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోగలరు అని వ్యవసాయ అధికారులు తెలిపారు

# బిజినెస్

# ట్రంప్ ప్రతీకార సుంకాలు.. నష్టాల్లో మొదలైన స్టాక్ మార్కెట్లు..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై ప్రతీకార సుంకాలను ప్రకటించారు. భారత్‌పై 26శాతం ప్రతికార సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. ట్రంప్ సుకాల ప్రభావం గురువారం భారత స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడింది. దాంతో మార్కెట్లు నష్టాల్లో మొదలయ్యాయి. ప్రారంభంలోనే మార్కెట్లు నష్టాలతో మొదలయ్యాయి. సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనమయ్యాయి. ప్రస్తుతం సెన్సెక్స్ 343.75 పాయింట్లు పతనమై.. 76,273.69 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నది. నిఫ్టీ 88.15 పాయింట్లు తగ్గి.. 23,244.20 వద్ద కొనసాగుతున్నది. ట్రేడింగ్‌లో దాదాపు 106 షేర్లు లాభపడగా.. 234 షేర్లు పతనమయ్యాయి. సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, సిప్లా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ లాభాల్లో కొనసాగుతున్నాయి. ఇక బజాజ్ ఆటో, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, ఓఎన్‌జీసీ, విప్రో, టాటా మోటార్స్ నష్టాల్లో



కొనసాగుతున్నాయి.ఇప్పటికే వరుస నష్టాలతో లక్షల కోట్ల సంపద ఆవిరి కాగా.. గురువారం సైతం భారీగా నష్టాలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే, అంతర్జాతీయ మార్కెట్లు సైతం నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. సుమారు నాలుగు శాతం నాస్డాక్ ఫ్యూచర్స్ డౌన్ అయ్యాయి. స్ట్రెయిట్ టైమ్స్, హాంగ్‌సెంగ్, నిక్కీ225 నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికాకు ముఖ్యమైన భాగస్వామి అయినప్పటికీ.. ట్రంప్ రెండో 'టారిఫ్ కింగ్' భారత్‌ను అభివర్ణించారు. ట్రంప్ నిర్ణయం 50శాతం బేసిస్ పాయింట్లకుపైగా ప్రభావితం చేయగలదని అంతర్జాతీయ బ్రోకింగ్ సంస్థ మాక్వేరీ పేర్కొంది. 26 శాతం సుంకం భారతదేశ జీడీపీపై 30 బిలియన్ల మేర ప్రభావం చూడపే అవకాశం ఉందని పేర్కొంది. 2025 క్యాలెండర్ ఇయర్ చివరి నాటికి భారత్ కలిగి ఉండే 4.3 ట్రిలియన్ డాలర్ల జీడీపీలో దాదాపు 0.7శాతం ఉంటుందని ఐఎంఎఫ్ పేర్కొంది.

## ఎఐ వల్లే జొమాటోలో ఉద్వాసనలు



న్యూఢిల్లీ
కృత్రిమ మేధా (ఎఐ) వల్లే జొమాటోలో వందలాది ఉద్యోగులు ఊడినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఆ కంపెనీ 600 మంది కస్టమర్ సపోర్ట్ ఉద్యోగులను తీసేసిన విషయం తెలిసిందే. ఎఐ ప్రభావంతో ఇంకెంతమంది ఉద్యోగాలు ఊడొచ్చోనని వారు ఆందోళనలో ఉన్నారు. చాలా మంది ఉద్యోగులను మార్చడానికి జొమాటో అసోసియేట్ ఆక్సలరేటర్ ప్రోగ్రామ్ అనే ప్లాన్‌ను ఆ సంస్థ అమలు చేస్తోంది. దీనివల్ల ఉద్యోగంలో చేరిన ఏడాదికే చాలా మందిని తీసేశారు. గురుగామ్, హైదరాబాద్ ఆఫీసుల్లో పనిచేసిన చాలా మంది ఉద్యోగాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.


## మోటాన్ కార్యకలాపాల విస్తరణ

**చెన్నయ్**
ప్లాస్టిక్ ప్రాసెసింగ్ పరిశ్రమ వినూత్న పరిష్కారాలను అందించే మోటాన్ గ్రూప్ భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించినట్లు తెలిపింది. చెన్నరులో తమ అత్యాధునిక తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతీయ ప్లాస్టిక్ రంగం పెరుగుతున్న డిమాండ్లను తీర్చడంలో కీలక పాత్ర పోశించనుందని పేర్కొంది. నూతన ప్లాంట్ కోసం దాదాపు రూ.17 కోట్ల పెట్టుబడులు పెట్టామని తెలిపింది.

# బజాజ్ పల్సర్ బైక్‌పై భారీ డిస్కౌంట్!

బజాజ్ ఆటో 50కి పైగా దేశాలలో 2 కోట్లకు పైగా యూనిట్లను విక్రయించి రికార్డు సృష్టించింది. దీనిని పురస్కరించుకుని కంపెనీ ఇప్పుడు ఎంపిక చేసిన పల్సర్ మోడళ్లపై బంపర్ డిస్కౌంట్లను అందిస్తోంది. మీరు కూడా కొత్త పల్సర్ బైక్ కొనాలని ప్లాన్ చేస్తుంటే, బజాజ్ కంపెనీ చౌకగా కొత్త బైక్ కొనడానికి గొప్ప అవకాశం ఉంది. దీని కోసం కంపెనీ రూ.7379 తగ్గింపును అందిస్తోంది. ఈ పరిమిత ఆఫర్ ప్రయోజనం పల్సర్ 125 నియాన్, పల్సర్ 150, 125 కార్బన్ ఫైబర్, %చీ160 ఖుణ, 220ఖీ% మోడళ్లపై అందిస్తోంది. ఏ మోడల్ పై మీరు ఎంత డబ్బు ఆదా చేయవచ్చో చూద్దాం..

**బజాజ్ బైక్‌లపై డిస్కౌంట్ ప్రయోజనం:**



-పల్సర్ 125 నియాన్ కొనుగోలుపై రూ.1184 ఆదా చేసుకునే అవకాశం ఉంది. ఈ బైక్ ధర రూ.84,493 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ).

-బజాజ్ పల్సర్ 125 కార్బన్ ఫైబర్ మోడల్ కొనుగోలు చేయడం ద్వారా మీరు రూ. 2,000 ఆదా చేసుకోవచ్చు. ఈ బైక్ ధర రూ. 91,610 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ).

-బజాజ్ పల్సర్ 150 సింగిల్ డిస్క్, ట్విన్ డిస్క్ వేరియంట్లపై రూ.3,000 తగ్గింపు అందిస్తోంది. సింగిల్ డిస్క్ వేరియంట్ ధర రూ.1,12,838 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ). అలాగే ట్విన్ డిస్క్ మోడల్ ధర రూ.1,19,923 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) గా ఉంది.

-బజాజ్ పల్సర్ N160 USD మోడల్‌పై కంపెనీ రూ. 5811 తగ్గింపును అందిస్తోంది. ఈ బైక్‌ను కొనుగోలు చేయడానికి మీరు రూ. 1,36,992 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) ఖర్చు చేయాలి.

-పల్సర్ 220 F వేరియంట్‌పై అత్యధిక డిస్కౌంట్ అందుబాటులో ఉంది. ఈ బైక్‌పై కంపెనీ రూ. 7379 తగ్గింపును అందిస్తోంది. అయితే మహారాష్ట్ర, బీహార్, పశ్చిమ బెంగాల్‌లో నివసించే వ్యక్తులు మాత్రమే ఈ డీల్ ప్రయోజనాన్ని పొందుతారు.

# ఎస్ఆర్‌హెచ్ హ్యాట్రిక్ ఓటమి


ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుసగా మూడో ఓటమిని చవిచూసింది. గురువారం జరిగిన మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో 80 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓడిపోయింది. ఈ ఓటోమితో హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలోనూ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 4 మ్యాచ్‌ల్లో కేవలం ఒకే ఒక్క మ్యాచ్ గెలిచింది. దీంతో 2 పాయింట్లతో 10వ స్థానంలో నిలిచింది. ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో 201 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో హైదరాబాద్ జట్టు 16.3 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. వరుణ్ చక్రవర్తి, వైభవ్ అరోరా తలో 3 వికెట్లు తీశారు. రస్సెల్‌కు 2 వికెట్లు దక్కాయి. హైదరాబాద్ జట్టులో హెన్రిచ్ క్లాసెన్ 33 పరుగులు, కమిందు మెండిస్ 27



పరుగులు చేశారు. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. వెంకటేష్ అయ్యర్ 29 బంతుల్లో 60 పరుగులు చేశాడు. అంగ్క్రిష్ రఘువంశీ 32 బంతుల్లో 50 పరుగులు చేశాడు. కెప్టెన్ అజింక్య రహానే 38 పరుగులు, రింకు సింగ్ అజేయంగా 32 పరుగులు చేశాడు. 5 మంది బౌలర్లు ఒక్కొక్కరికి ఒక వికెట్ పడగొట్టారు.

# వైరల్ గా మారిన శుభ్ మన్ గిల్ పోస్ట్

చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై గుజరాత్ టైటాన్స్? ఘన విజయం సాధించింది. బుధవారం జరిగిన మ్యాచ్?లో గుజరాత్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. ఆర్సీబీ నిర్దేశించిన 170 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 17.5 ఓవర్లలోనే ఛేదించింది. అయితే మ్యాచ్ అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్?మన్ గిల్ షేర్ చేసిన పోస్ట్ వైరల్?గా మారింది. ఇది విరాట్ కోహ్లీకి కౌంటర్ ఇస్తున్నట్లుగా ఉందంటూ నెటిజన్లు అభిప్రాయడుతున్నారు. 170 పరుగుల ఛేదనను గుజరాత్ దీటుగానే ఆరంభించింది. కానీ, అంతలోనే? 4.4 ఓవర్ వద్ద తొలి వికెట్ కోల్పోయింది. భువనేశ్వర్ కుమార్ బౌలింగ్?లో ఓపెనర్ గిల్ (14 పరుగులు) క్యాచౌట్?గా పెవిలియన్ చేరాడు. అయితే గిల్ ఔటైనప్పుడు విరాట్ కోహ్లీ గట్టిగా అరుస్తూ సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ సమయంలో ప్రేక్షకుల అరుపులతో స్టేడియం ఒక్కసారిగా మార్మోగిపోయింది. మీటర్?పై శబ్దం 126 డెలిబుల్స్?గా? నమోదైంది. అయితే తాను ఔటైన సందర్భంలో ప్రత్యర్థి జట్టు అతిగా సంబరాలు చేసుకోవడంపైనే గిల్? కౌంటర్ ఇచ్చాడని




అభిమానులు కామెంట్ చేస్తున్నారు.'ఈ గ్రౌండ్?లో ఆర్సీబీని 170 పరుగుల్లోపే కట్టడి చేయడం బాగుంది. పిచ్ కూడా ఒక్కోసారి ఒక్కోలా స్పందిస్తుంటుంది. ఇక్కడ 250ం స్కోర్ చేసే ఛాన్స్ కూడా అయితే త్వరగా వికెట్లు తీస్తేనే ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించేందుకు వీలుంటుంది. తొలి 8 ఓవర్లలో ఫాస్ట్ బౌలర్లకు మంచి ఆరంభం దక్కింది. త్వరగా ఆర్సీబీ వికెట్లు తీస్తేనే మ్యాచ్‌పై పట్టు దొరుకుతుందని భావించాం. మా బౌలర్లు కూడా అలాగే శ్రమించారు. పిచ్‌ను బట్టి మా బ్యాటింగ్‌లో మార్పులు చేసుకున్నాం' అని మ్యాత్ తర్వాత గిల్ పేర్కొన్నాడు.తాజా మ్యాచ్?తో గుజరాత్?కు రెండో విజయం సాధించింది. ప్రస్తుతం 4 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు మూడింట్లో రెండు మ్యాచ్?ల్లో గెలుపుతో ఆర్సీబీ ఖాతాలో కూడా 4 పాయింట్లు ఉన్నాయి. మెరుగైన రన్?రేట్ కారణంగా ఆర్సీబీ మూడో స్థానంలో ఉంది.

# స్పోర్ట్స్

## మీరు జర్నలిస్ట్‌లా.. స్క్రిప్ట్ రైటర్లా?

### ఓ మీడియా ప్రతినిథిపై సూర్యకుమార్ యాదవ్ ఆగ్రహం



ఓ మీడియా ప్రతినిథిపై టీమిండియా టీ20 కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'మీరు జర్నలిస్ట్‌లా.. స్క్రిప్ట్ రైటర్లా'అని మండిపడ్డాడు. తనపై తప్పుడు కథనాలను ప్రచురించారని సోషల్ మీడియా వేదికగా అసహనం వ్యక్తం చేశాడు.టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టును వీడుతున్నట్లు వార్తలు వచ్చాయి. వచ్చే సీజన్ నుంచి అతను గోవాకు ప్రాతినిథ్యం వహించనున్నాడు. ఈ విషయాన్ని జైస్వాల్ కూడా అంగీకరించాడు. గోవా జట్టు కెప్టెన్సీ ఆఫర్ ఇవ్వడంతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపాడు. ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు తాను ఎంతో రుణపడి ఉంటానని కూడా చెప్పాడు. జాతీయ జట్టు తరపున మ్యాచ్‌లు లేనప్పుడు గోవా తరపున దేశవాళీ మ్యాచ్‌లు ఆడుతానని తెలిపాడు. అయితే యశస్వి జైస్వాల్‌తో పాటు ముంబై జట్టులోని ఇతర ఆటగాళ్లతో కూడా గోవా క్రికెట్ అసోసియేషన్ టచ్‌లో ఉందని ఓ మీడియా కథనాన్ని ప్రచురించింది. అందులో సూర్యకుమార్ యాదవ్ కూడా ముంబై జట్టును వీడేందుకు సిద్దమయ్యాడని పేర్కొంది. ఈ కథనంపై ఆగ్రహం వ్యక్తం చేసిన సూర్యకుమార్ యాదవ్.. అందుకు సంబంధించిన స్క్రీన్ షాట్‌ను షేర్ చేస్తూ సదరు జర్నలిస్ట్‌పై మండిపడ్డాడు. కామెడీ సినిమాలు చూడటం మానేసి ఇలాంటి వార్తలు చదవడం మొదలుపెడుతానని సెటైర్లు పేల్చాడు.'నువ్వు స్క్రిప్ట్ రైటరా? జర్నలిస్ట్‌వా..? ఇక నుంచి నవ్వుకోవాలంటే కామెడీ సినిమాలు చూడటం మానేసి ఈ ఆర్టికల్స్ చదవడం మొదలుపెట్టాలి. ఇదో చెత్త కథనం' అని సూర్యకుమార్ యాదవ్ ట్వీట్ చేశాడు. సూర్య విమర్శలతో సదరు మీడియా సంస్థ ఈ ఆర్టికల్‌ను అప్‌డేట్ చేసింది. సూర్యకుమార్ యాదవ్ ఈ వార్తలను ఇంకా ధృవీకరించలేదని పేర్కొంది.



# సాయి పల్లవి పొట్టి దుస్తులు వేసుకోకపోవడానికి రీజన్ ఇదే..

ఇటీవలే తండేల్ సినిమా భారీ విజయాన్ని అందుకుంది హీరోయిన్ సాయి పల్లవి. నాగచైతన్య హీరోగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సినిమా తర్వాత మరిన్ని ఆఫర్స్ అందుకుంది సాయి పల్లవి.ప్రస్తుతం హిందీలో రామాయణం చిత్రంలో నటిస్తుంది. ఇందులో సీత పాత్రలో సాయి పల్లవి కనిపించనుండగా.. రాముడి పాత్రలో రణబీర్ కపూర్ నటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది.అయితే ఇప్పుడు ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్స్ అందరిలో సాయి పల్లవి ప్రత్యేకం. కేవలం సంప్రదాయ దుస్తులు మాత్రమే ధరించి గ్లామర్ షోకు దూరంగా ఉంటూనే ప్రేక్షకులను అలరిస్తుంది. అద్భుతమైన నటనతో ఫాలోయింగ్ పెంచుకుంది.అయితే సాయి పల్లవి సినిమాల్లో పొట్టి దుస్తులు ధరించకపోవడానికి ప్రత్యేక కారణముంది. గతంలో తాను టాంగో డ్యాన్స్ చేస్తున్న వీడియో వైరల్ అయ్యిందని... అందులో తాను పొట్టి దుస్తులు వేసుకుని డ్యాన్స్ చేయడంపై విమర్శలు వచ్చాయని తెలిపింది.ప్రేమమ్ సినిమా తర్వాత ఆ వీడియోను షేర్ చేస్తూ తన ప్రదర్శన చూడకుండా తనపై విమర్శలు చేశారని.. అందుకే ఇకపై పొట్టి దుస్తులు, అసౌకర్యంగా ఉండే దుస్తులు ధరించకూడదని ఫిక్స్ అయినట్లు చెప్పుకొచ్చింది.



# రాహుకేతు పూజలో పాల్గొన్న పూజాహెగ్డే

శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సినీ నటి పూజా హెగ్డే దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆమె రాహుకేతు సర్ప దోష నివారణ పూజలు చేశారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అనతి కాలంలోనే దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించిన ఈ అమ్మడుకి ఇప్పుడు తెలుగు సినిమాలలో అవకాశాలు తగ్గాయి. ఎంత త్వరగా తెలుగులో మార్కెట్ వచ్చిందో అంతే త్వరగా తన ఫేమ్ కూడా పోగొట్టుకుందని చెప్పాలి. హెగ్డే దాదాపు రెండున్నరేళ్ల నుంచి తెలుగు సినిమాలో కనిపించలేదు. ఇక ఇలా తెలుగు సహా సౌత్ సినిమాల్లో కనుమరుగు అయిపోయింది అనుకున్న పూజా హెగ్డే, మళ్ళీ ఇపుడు వరుస సినిమాలు లైన్ లో పెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'రెట్రో' లో హీరోయిన్ గా కనిపిస్తుంది. అలాగే, రజినీకాంత్ 'కూలీ' సినిమాలో పూజా స్పెషల్ సాంగ్ చేయనుంది. రాఘవ లారెన్స్ 'కాంచన 4' మూవీలో కూడా నటించనున్నట్లు సమాచారం. అలాగే హిందీలో కూడా ఓ మూవీ చేస్తోంది. అయితే అవకాశాలు వచ్చాయి కానీ అవి ఎంతవరకు హిట్ అనేది విడుదల అయిన తర్వాత తెలుస్తుంది. దీంతో తాజాగా ఈ అమ్మడు తన కెరీర్ కోసం ప్రత్యేక పూజలో పాల్గొంటుంది. తాజాగా ఇవాళ పూజా హెగ్డే తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్ని స్వామి, అమ్మవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. దర్శనం అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు శేష వస్త్రం తో సత్కరించి, వేద ఆశీర్వచనాలు... తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి.

# సిద్ధు జొన్నలగడ్డ 'జాక్' ట్రైలర్ రిలీజ్

యువ కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ తాజాగా నటిస్తున్న చిత్రం జాక్ . కొంచెం క్రాక్ అనేది ట్యాగ్‌లైన్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకి శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మువీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే సిద్ధు జొన్నలగడ్డ జాక్ అనే ప్రయివేట్ స్పై ఏజెంట్‌గా నటించబోతున్నట్లు తెలుస్తుంది.




# ఆహాలో హోంటౌన్ వెబ్ సీరిస్

## పాతరోజులు గుర్తుకు వచ్చాయన్న రాజీవ్ కనకాల

రాజీవ్ కనకాల, ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'హోం టౌన్' మనసుని హత్తుకునే కుటుంబ కథతో రూపొందింది. ఈ సిరీస్‌కు శ్రీకాంత్ దర్శకత్వం వహించారు. ఆహా వేదికగా శుక్రవారం నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం మీడియా వాళ్ల కోసం ప్రత్యేకంగా సిరీస్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ కనకాల మాట్లాడారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సిరీస్ చూసిన తర్వాత ప్రేక్షకులకు చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తాయన్నారు. మేము కూడా ఇప్పుడే ఈ సిరీస్‌ను పూర్తిగా చూశాం. కొన్ని ఎపిసోడ్స్ చూస్తుంటే 35 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయాను. నా చిన్ననాటి లవ్‌స్టోరీలు, స్నేహితులతో చేసిన అల్లరి అన్నీ గుర్తుకువస్తున్నాయి. నటీనటులందరూ చక్కగా యాక్ట్ చేశారు. శ్రీకాంత్ దీనిని ఎంతో హృద్యంగా రూపొందించారు. మాతోపాటు– సిరీస్ చూసిన వారి రియాక్షన్స్ చూసి ఆనందంగా అనిపించింది. సిరీస్‌ను రూపొందించడంలో నిర్మాత మాకెంతో సపోర్ట్‌గా నిలిచారని రాజీవ్ తెలిపారు. అనంతరం నిర్మాత నవీన్ మాట్లాడుతూ.. తర్వాత సంస్థ నుంచి వస్తోన్న వెబ్ సిరీస్ ఇది. అందులో యాక్ట్ చేసిన ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్‌లో స్టార్స్ అయ్యారు. అదే ఇప్పుడు రిపీట్ కావాలని కోరుకుంటు–న్నా. ఈ సిరీస్‌లో రాజీవ్ గారి పాత్ర.. మొదటి నుంచి లాస్ట్ వరకూ ఉంటుంది. ఆ సిరీస్‌కు ఎంతటి పాపులారిటీ వచ్చిందో ఈ సిరీస్‌కూ వస్తుందని భావిస్తున్నా అని అన్నారు.




# నాని 'హిట్3'లో కార్తీ స్పెషల్ రోల్.!

అగ్ర కథానాయకుడు నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమాలో తమిళ నటుడు కార్తీ అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. కొందరు ఏమో కార్తీ నానితో కలిసి కనిపిస్తాడని ప్రచారం చేస్తుండగా.. మరికొందరు కార్తీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించవచ్చని అంటున్నారు. హిట్ 2 క్లైమాక్స్ లాగానే "హిట్ 3" క్లైమాక్స్ లో కొత్త హీరో ఎంట్రీ ఇస్తాడని ఆ హీరో పాత్రలోనే కార్తీ రాబోతున్నాడని.. ఇది "హిట్ 4" కి లీడ్ ఇస్తుందని కూడా టాక్ నడుస్తుంది. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ఇక హిట్ 3 విషయానికి వస్తే.. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు. కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది.




Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**